సంపుటం, 12 సంచిక 276

రిజిస్టర్ నం H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

29-10-1959 హైద్రాబాదు గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

ఢిల్లీకమ్యూనిస్టు కౌన్సిలర్ రాజీనామా; కలకత్తాలో ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: చైనా - ఇండియా సరిహద్దు వ్యవహారంలో భారత కమ్యూనిస్టుపార్టీ విధానంపట్ల నిరసనను, గత మేయర్ ఎన్నికలో అవకాశ వాదాన్ని అనుసరించి తనపార్టీ జనసంఘంతో కలిసినందుకు నిరసనను తెలుపుతూ ఢిల్లీ కార్పొరేషను కమ్యూనిస్టు కౌన్సిలర్ ఒకరు శ్రీ ధనిరాం నేడు పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఇక కలకత్తాలో నేడు విప్లవవాద సోషలిస్టుపార్టీ నాయకత్వాన 3 వందలమంది చైనా కౌన్సిల్ జనరల్ కార్యాలయం ముందు టిబెట్ సమస్య, సరిహద్దు సమస్యలపట్ల చైనా ప్రవర్తనమ నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

పాశ్చాత్య అగ్రనాయక సమావేశానికి సర్వసంసిద్ధత

వాషింగ్‌టన్, అక్టోబరు 28

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీలు నాలుగూ కూడా పాశ్చాత్య అగ్రనాయక సమావేశానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ మాత్రం తనకు డిసెంబరు మధ్య భాగంలో వీలవుతుందన్నాడట. అయితే ఇంకా తేదీ, ప్రదేశం నిర్ధారించబడలేదని ఐక్ పేర్కొన్నాడు.

101110

ఆంధ్ర ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలల ప్రభుత్వ స్వాధీనం

పథకం చాలవరకూ అమలు జరిగిందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వెల్లడి

హైద్రాబాద్, అక్టో 28

విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు నేటిఉదయం విలేఖరులతో ముచ్చటిస్తూ ఆంధ్ర ప్రాంతంలో మేనేజిమెంటుసరిగా లేని ప్రాథమిక పాఠశాలల్ని తీసుకొనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకము అమలు ఈసంవత్సరం డిసెంబరు మాసాంతానికి పూర్తవుతుందన్నారు.

తెలంగాణ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలన్ని ప్రభుత్వంచే నిర్వహించబడేవే.

గుంటూరు జిల్లాలో మొత్తం 2వేల ప్రాథమిక పాఠశాలలలోనూ 400 పాఠశాలల యాజమాన్యాన్నే ఇంతవరకూ ప్రభుత్వంస్వీకరించినదన్నారు. అసలు సెప్టెంబరు మాసాంతానికే ఈ అమలు కార్యక్రమం పూర్తి కావలసి ఉన్నా ఉద్యోగుల మందకొడితనము, మేనేజిమెంట్ల సహాయనిరాకరణ వైఖరి జాప్యానికి కారణమన్నారు.

ఇంకా ప్రభుత్వానికి స్వాధీన పర్చబడని, సక్రమంగా నిర్వహించబడని పాఠశాలలలోని ఉపాధ్యాయుల వేతనాలను యికముందు ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వు నేసిందని మంత్రి అన్నారు.

అట్టి పాఠశాలలలో ఉపాధ్యాయుల్ని తొలగించినా వారిపట్ల అప్రముందా మేనేజిమెంట్లు వర్తించినా అలాంటి కేసుల్ని పరిశీలించాలని ప్రభుత్వం యీ పథకం అమలుకు ఇన్‌ఛార్జిగాఉన్న విద్యాశాఖాధికారులకు ఉత్తర్వు నేసింది.

సమర్థవంతంగా నిర్వహించబడుతున్న ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్ని కదపరాదని ప్రభుత్వం నిర్ణయించినది. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా యీవ్యవహారాలలో తగు చర్యలు గైకొనబడుతాయి.

ఏమేనేజిమెంటులోఉన్న పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులప్రయోజనాలైనా పరిరక్షించబడుతాయని ఆయనన్నారు. అప్పుడే రాష్ట్రంలో విద్యాభివృద్ధి సాధ్యమవుతుంది.

పంచాయితీ సమితులను ప్రాథమిక విద్య, జిల్లాపరిషత్తులకు సెకండరీ విద్యను అప్పగించడంవలన విద్యాస్థాయి అభివృద్ధిచెందుతుందనే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు. ఇంతవరకూ జిల్లాలలోని ప్రాథమిక, సెకండరీవిద్య జిల్లాబోర్డుల అజమాయిషీలో ఉండేది జిల్లాలు చాలా పెద్దవి అయినందున చక్కని పర్యవేక్షణసాధ్యంకాదు

ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణలో తోడ్పడే నిమిత్తం ప్రతిపంచాయితీ సమితికి ఒకరు చొప్పున డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని విద్యామంత్రి అన్నారు.

విద్యార్థులయిన అభివృద్ధిచేయాలనేదే యీచర్యల్ని గైకొనడంలో ప్రభుత్వ ప్రధానాశయమన్నారు.

గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో మినహా ఆంధ్ర ప్రాంతంలోని మిగిలిన జిల్లాలలో మేనేజిమెంట్ సక్రమంగా లేని ప్రాథమిక పాఠశాలల్ని తీసుకొనే కార్యక్రమం దాదాపు పూర్తయినదని విద్యామంత్రి అన్నారు.

విజయవాడలో నృత్య, సంగీత పాఠశాల

రు. 17,000 ఖర్చుతో విజయవాడలో సంగీత, నృత్య కళాశాలను తెరవాలనే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినది. ఆతరువాత ఏటా రు. 35,000 ఖర్చవుతుంది.

ఈకళాశాలతో మొత్తంరాష్ట్రంలో సంగీత నృత్యపాఠశాలలసంఖ్య ఐదుకు పెరుగుతుంది. ఒకటిహైద్రాబాద్‌లో, ఒకటి విజయనగరంలో ఒకటి సికింద్రాబాద్‌లో ఉన్న వి. మరొకదానికి యిటీవల ప్రధాని నెహ్రూ తిరుపతిలో ప్రారంభోత్సవం చేశారు.

ప్రయివేటు కళాశాలల స్వాధీనం

ఈ సంవత్సరం ప్రభుత్వం ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, కరీంనగరం జిల్లాలలోని 4 ప్రయివేట్ కళాశాలల్ని తీసుకొన్నదని మంత్రి వెల్లడించారు. నిజామాబాద్, సిద్దిపేటలలోనున్న మిగిలిన కళాశాలలు వచ్చే విద్యా సంవత్సరంలోగా స్వాధీనపర్చబడుతాయన్నారు.

దుబ్బాక- లచ్చపేట ప్రాంతాలలో చేనేత దుస్థితి

మెదక్, అక్టోబర్ 28

మెదక్ జిల్లాలోని దుబ్బాక, లచ్చపేట ప్రాంతం చేనేత పారిశ్రామికులు అత్యధిక సంఖ్యలో యుందురు. ప్రస్తుతం వీరు తయారు చేయుచున్న గుడ్డ నేలకొలది విక్రయం కాక నిలువలో యున్నది. విక్రయమునకై పంపించిన గుడ్డ నిజామాబాద్ విక్రయ కేంద్రములో కూడ నిలువయుండి. ఈ ప్రాంతములో యుండు రెండు చేనేత సహకార సంఘాలు తమ పారిశ్రామికులకు ఈ మాంద్యము వలన 10 వంతుకూడా పని కలిగించే స్థితిలో లేవు. పారిశ్రామికుల పరిస్థితి ఘోరముగా ఉన్నది. యిదే ప్రకారం అన్ని ప్రాంతాలలో కూడా యున్నదని చెప్పక తప్పదు. సరుకు నిలువఉండుట వలన రోజు రోజుకు పారిశ్రామికుల కూళ్ళు పడిపోయి నూలు రంగు లధరలు అధికమై అవసరమైన సరుకు సక్రమ ధరలలో దొరుకుట దుర్లభమాయెను. ఇందువలన పారిశ్రామికుడు తన కుటుంబముతో సహా నిరుద్యోగియై ఉంటున్నాడు.

సంపూర్ణ నిరాయుధీకరణ తీర్మానం

జనరల్ అసెంబ్లీలో అమెరికా, రష్యా మున్నగు 8 దేశాలతోబాటు భారతదేశం ప్రతిపాదించనున్న వైనం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 28

సరిపూర్ణమైన నిరాయుధీకరణ అవసరాన్ని పేర్కొనే అమెరికా, రష్యాలు బలపర్చే ఒక తీర్మానాన్ని మరికొన్ని దేశాలతోబాటు జనరల్ అసెంబ్లీలో భారతదేశంకూడా ప్రతిపాదిస్తుంది.

ఈఅంశంపై ఉభయపక్షాలకు అంగీకృతమైన తీర్మానాన్ని తేవడానికి తెరవెనుక చర్చలలో ప్రముఖపాత్రను నిర్వహించిన భారతదేశం అట్టితీర్మానప్రతి పాదనలో సహకరించమని కోరబడిన తొలి ఆసియాదేశం. జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభించిన తరువాత సాధించిన వాటిలో చెప్పుకోదగ్గది యీతీర్మానమే. భారతదేశంగాక యింకా అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, కెనడా, బ్రజీలు దేశాలు యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. మరికొన్ని కమ్యూనిస్టు దేశాలుకూడ కలిసే అవకాశం ఉంది.

తీర్మాన పాఠాన్ని యింకా విడుదల చేయలేదు. అయితే అంతర్జాతీయ కంట్రోలు క్రింద మొత్తం నిరాయుధీకరణను సాధించాలనేది యీ తీర్మాన ఆశయం. అందుకు దారితీసే చర్యల్ని గైకొనాలని తీర్మానం కోరుతుంది.

నిరాయుధీకరణ విషయమై ఒక విధమైన ఒప్పందాన్ని సాధించడానికి భారతదేశం మొదటినుండీ కృషి చేస్తున్నది. ముందుగా యీ విషయమై అమెరికా, రష్యాల మధ్య ఒప్పందం కుదరాలని కృషి చేసింది.

ఐక్యరాజ్యసమితి యీ "చరిత్రాత్మక" తీర్మానాన్ని ఏకగ్రీవంగానే ఆమోదిస్తుందని భావించబడుతున్నది. ఏటా ప్రపంచంలో ప్రస్తుతం ఆయుధాలకు వినియోగించబడుతున్న 100 బిలియన్ల డాలర్లఖర్చు తప్పించాలని ఆయాదేశాల ప్రజలు కూడ ప్రభుత్వంపై ఒత్తిడి తేగలరని భావించబడుతున్నది.

పరారిఅయిన ఏడేండ్ల బాలుని మృత దేహం

పోలీసులకు దొరికిన వైనం

హైద్రాబాద్, అక్టో 28

గత సోమవారం నుండీ కనిపించకపోయిన అసిఫ్‌నగర్‌కు చెందిన వంకయ్య అనే ఏడు సంవత్సరాల బాలుని మృతదేహాన్ని అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి. హనుమంతనాయుడు నాయకత్వంలో పనిచేసిన పోలీసులు వశపర్చుకొన్నారు.

ఆ బాలుని తలిదండ్రులు నిన్న తమ కుమారుడు పరారి అయినట్లు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ బాలునివద్ద 15 తులాల ఛైండ్ కడియాలు న్నవని కూడ వారు పేర్కొన్నారు.

సి.ఐ.డి. లు దర్యాప్తు ప్రారంభించిన కొన్ని గంటలలోనే దుర్గయ్యఅనే వానిని అరెస్టుచేసి అతని ద్వారా ఆ బాలుని మృత దేహాన్ని, కడియాలనూ సంపాదించారు.

వందకోట్లమందికి తిండిపెట్టగల భూమి ఉంది, కాని రైతుకు ఆర్థిక స్తోమతలేక అదిపడావుగా ఉంది

యాంత్రిక వ్యవసాయం, భూసారరక్షణ, నీటి వినియోగం, గిట్టుబాటుధర కల్పిస్తే రైతులు అధికోత్పత్తి సాధించగలరని శ్రీ తిమ్మారెడ్డి

హైద్రాబాద్, అక్టోబర్ 28

"వందకోట్ల జనాభాకై నాసరే తిండికి సరిపోయే ఆహార ధాన్యాలను పండించ నీకైనంతభూమి, మానవశక్తి భారతదేశానికున్నాయి. భూమి లేకపోలేదు, కావలసినంత ఉంది. ఎవరూ దాని వంక చూడడంలేదు. ఈ పడావు భూముల్ని సేద్యానికి తేవడానికై తగినన్ని బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు కావాలి" అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడన్నారు.

నేడాయన సికింద్రాబాద్‌లో ఫెర్గూసన్ ట్రాక్టర్ల డీలర్లు సుందరం మోటార్స్ కంపెనీకి ప్రారంభోత్సవం కావించారు.

కావలసినవి మనదేశంలో లేవు

ఈనాడు రైతులు యాంత్రిక వ్యవసాయ ప్రయోజనాల్ని గ్రహించారనీ ప్రపంచంలో యాంత్రిక వ్యవసాయం ఫలప్రదమని ప్రగతిదాయకమని తేలిందనీ అయితే మనదేశంలో అవద్ధతి అమలుపరచడానికితగినన్ని యంత్రాలు లేకపోవడమే లోపమనీ శ్రీ తిమ్మారెడ్డి యీసందర్భంగా అన్నారు. రైతులు రసాయనిక ఎరువులఉపయోగాన్నికూడా గ్రహించారు. అయితే వారికి కావలసినంత రసాయనిక ఎరువును సప్లయిచేయజాలని స్థితిఉంది. ఈయేడాదిఆంధ్రప్రదేశ్‌కుఫెర్టిలైజర్ కోటాను కేంద్రం ఎక్కువచేసింది. అయినా రైతుల డిమాండ్లకు తగ్గ సప్లయిచేయజాలము అని రాష్ట్రవ్యవసాయ మంత్రి చెప్పారు.

రైతుల సమస్యలు

రైతులు అధికోత్పత్తికిసిద్ధమే. కాని దానికి తగిన పెట్టుబడికి వారు ముందంజ వేయాలి. అయితే ఆఆర్థికస్తోమత వారికి కలుగాలంటే వారి పంటలకు గిట్టుబాటు ధర లభించాలి. పట్టణాలలో వారివలె కాదు, రైతులు ఒక్కక్షణం తమ పనిని వాయిదా వేసుకోజాలరు. వారికి ప్రతి నిముషమూ విలువైనదే. నాట్లు గాని, కలుపుతీత గాని ఏ పనీ ఆగడానికి వీలుండదు. అలస్యమైతే ఫలసాయం దెబ్బతింటుంది. కాబట్టి నగరాల్లోఉండి ధాన్యాలధరలు పెరిగిపోయాయని విమర్శ చేసేవారు మాత్రం అధికోత్పత్తి జరగాలంటే గిట్టుబాటుధర ముఖ్యమనీ ప్రోత్సాహకాలనీ గమనించాలి అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రైతులు తమకోసం నాణ్యకరం ధాన్యం ఉంచుకొని పట్టణాల ప్రజల కోసం అక్కడ డిమాండు ఉందని తెలుసుకొని మేలురకం ధాన్యం పండుతున్నారు. ఇదేమీ క్రొత్త విషయం కాదు అని శ్రీ తిమ్మారెడ్డి ప్రస్తావించారు,

రాష్ట్రంలో భూమిసారం

ఆంధ్రప్రదేశ్‌లో సాగవుతున్న మూడుకోట్ల ఎకరాల భూమిలో రెండుకోట్ల ఎకరాల వరకు మెట్ట భూమి. దానిసారం పోకుండాజాగ్రత్త పడడం ముఖ్యం. భూసార పరిరక్షణకై ఎకరాకు రు. 40 ఖర్చవుతాయి. ఇలా ఖర్చు చేయడానికి రైతుకూ తాహతులేదు, ప్రభుత్వానికీఅవకాశం లేదు, ఈ భూసార రక్షణ జరిగితే ఎంతో అధికోత్పత్తి జరుగవచ్చు అని శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు. అధికోత్పత్తికి అవశ్యకమైన లోతు దున్నకం యంత్రాలవల్ల వీలవుతుందన్నారు.

పైగా ఎంతో నదీజలం వృథా అవుతున్నది. ఈ జలాన్ని సరిగా పూర్తిగా వినియోగించుకుంటే రాష్ట్రంలోని ప్రతినదీ ఒక కావేరి కాగలదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణాలో ఎంతో భూమి పడావుగా ఉందనీ దాన్ని సాగుకుతెచ్చేశక్తి ప్రజలవద్దగాని, తగు రీతిని దున్నే శక్తి పశువుల వద్దగాని లేనందున తెలంగాణలో ఎకరా ఉత్పత్తి ఆంధ్రలోకన్న తక్కువగా ఉన్నట్లాయన అన్నారు.

సేవాసహకార సంఘాలు

వ్యవసాయ పరికరాలు, మంచివిత్తనాలు, ఫెర్టిలైజర్లు, యంత్రాలు కొనుక్కోవాలికి రైతుకు ఆర్థిక స్తోమత లేని కారణంగా సేవాసహకార సంఘాలు దేశంలో ఏర్పాటు కావడం అవసరమే అని శ్రీతిమ్మారెడ్డి ప్రకటించారు. గొట్టిపుబావులు, ఫిల్టర్ పాయింట్లు, ఇరిగేషన్ బావులద్వారా రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి అధికం చేయవచ్చు. ఈ విషయం రైతులకు తెలియక కాదు. అందుకు తగినస్తోమత వారివద్ద లేదు. అందువల్ల రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి వారు అధికోత్పత్తిని సాధించనిస్తే పట్టణాలవారికి ధాన్యం సరఫరాలకు అభిస్తాయి అని శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు.

ఇద్దరుపురుషులు, ఇద్దరు స్త్రీలతో చంద్రమండలానికి రాకెట్

వాషింగ్‌టన్, అక్టోబరు 28

వచ్చే వసంతకాలంలో చంద్రమండలానికి ఇద్దరు పురుషులు, యిదరు స్త్రీలతో ఒక రాకెటును ప్రయోగించాలని రష్యా సంకల్పిస్తున్నట్లు అమెరికా మేగజైన్ "రాకెట్లు, మిసిల్స్" ప్రకటించినది.

ప్రముఖ రష్యన్ శాస్త్రవేత్తలు ప్రొ॥ ఫెడ్జిరో, ప్రొ॥ బ్లాగోనోవ్‌లు ఒక పశ్చిమ జర్మనీ పత్రికలో యీవిషయం వ్రాశారని ఆపత్రిక పేర్కొన్నది.

చంద్రమండలంలోనికి యిదే మానవుని తొలి సాహస యాత్రకాగలదు.

ఈ సంవత్సరాంతంలోనే యిద్దరు పురుషులు రాకెట్ ప్రయాణం సాగిస్తారనీ, అయితే చంద్రమండలానికి వెళ్ళేరాకెట్‌లో ఇద్దరు పురుషులు, యిద్దరు స్త్రీలు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రష్యా పర్యటనకు వచ్చే సమయంలోనే- వచ్చే సంవత్సరం మార్చి లేక ఏప్రిలులో సాధ్యమనీ భావించబడుతున్నది.

వారిని వర్జ్యానిక్ ద్వారా వచ్చే సెప్టెంబర్ లేక అక్టోబర్‌లో క్రిందికి దించుతారట.

ఆకాశ పరిధి పరిశోధనలలో మానవులు కొన్ని త్యాగాలకు సిద్ధం కావాలని సోవియట్ అకాడమీ ప్రతినిధి అన్నారు.

విదేశాంగ విధానంలో మార్పు లేకుండానే చైనాపట్ల అవసర చర్యలు గైకొనాలి

గవర్నర్ల సమావేశంలో వక్కాణింపు: ప్రజల నైతికతను కాపాడాలనికూడ అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఏకూటమితోను సంబంధం లేకుండా ఉండాలన్న విధానం మారకుండానే ఉత్తర,ఆగ్నేయ భాగాల్లోని 2 వేలమైళ్ళ సరిహద్దుల్ని రక్షించుకోడానికి ఇండియా చర్యలు తీసుకోవాలనీ చైనాపట్ల ఇండియా విధానంలోని ప్రాధాన్య క్రమం మారాలనీ గవర్నర్ల సమావేశంలో వక్కాణించబడినట్లు తెలుస్తున్నది.

నేడిక్కడ ముగిసిన గవర్నర్ల సమావేశంలో ఎన్నికల ఖర్చులు తగ్గించే మార్గాలు కూడా ఆలోచింపబడ్డాయి.

రాష్ట్ర గవర్నర్ల సమావేశం నేటి ఉదయం మళ్ళీ సమావేశమైనప్పుడు ప్రధానినెహ్రూ అంతర్జాతీయ పరిస్థితిని - ముఖ్యంగా చైనా - ఇండియా సరిహద్దు సంఘర్షణల్ని - సమీక్షించారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్, సర్వ సేనాని జనరల్ తిమ్మయ్య నెహ్రూకు తోడ్పడినారు.

నెహ్రూ సమీక్ష అయిన తర్వాత గవర్నర్లు చర్చలోపాల్గొన్నారు. భోజనానంతరం మధ్యాహ్నం మళ్ళీ సమావేశం జరిగింది.

ప్రధానినెహ్రూ సరిహద్దు సంఘటనల వివరాలు, ఇండియా చైనాసంబంధాల చారిత్రకాంశాలు విపులపరచగా జనరల్ తిమ్మయ్య సైనిక దృష్ట్యా రక్షణకై తీసుకోబడినచర్యలుతెలిపారు. చైనీయులు ప్రస్తుతం ఆక్రమించి ఉన్న ప్రాంతాలు, ఆ ప్రాంతాలకు వెళ్లడానికి చర్యలు తీసుకోడానికిగల కష్టాలు మ్యాపుల ప్రదర్శనం ద్వారా గవర్నర్లకు తెలుపబడ్డాయి. ప్రధానినెహ్రూ భారత విదేశాంగ విధానపు వైశిష్ట్యాన్ని తెలిపి దాన్ని యీనాడు కూడా కొనసాగించాల్సిన ఆవశ్యకతను తెలిపారు. చైనా దాడిని నిరోధించేందుకు చర్యలు బండియా ఆలోచించవలసి వస్తున్న ప్పటికి మొత్తంమీద శాంతి విధానానికి తటస్థపద్ధతికి మార్పు రానక్కరలేదన్నారు. సరిహద్దుల రక్షణకు స్వల్ప వ్యవధి దీర్ఘ వ్యవధిచర్యలను ఆయన వెల్లడించారట.

గవర్నర్లు చైనా ఇండియా సరిహద్దు సమస్యపై తమ రాష్ట్రాల్లోని ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వ విధానం పట్లగల అసంతృప్తిని, భయాందోళనల స్థితిని తెలిపి యీ సందర్భంలో ప్రజల నైతిక బలం చెడిపోకుండా జాగ్రత్తపడాలని కోరారు. ఈ సమస్యను ఆయా రాష్ట్రాల్లోని కమ్యూనిస్టు పార్టీల బలంద్వష్ట్యా కూడా వీరు ఆలోచించారట.

పంచాయతీ సమితులకు కోఆప్ట్‌అయిన సభ్యులు

హైద్రాబాద్, అక్టో 28

మూడు పంచాయతీ సమితులకు కోఆప్టు చేసుకోబడిన సభ్యుల వివరాలు యిప్పుడు తెలియ వచ్చినవి.

జహీరాబాదు బ్లాకు సమితికి శ్రీయుతులు పి. ఎన్. రెడ్డి (సహకార) మహమ్మద్ హుసేన్ (సంఘసేవ), చన్నప్ప (నిమ్న జాతి), మౌలూ (నిమ్నజాతి), శ్రీమతులు శివరాజమ్మ భాయినాబాయి (స్త్రీ ప్రతినిధులు) ఎన్నుకోబడిరి.

మీర్జాపూర్ బ్లాకు సమితి: శ్రీమతి కమలాబాయి, శ్రీమతి పేరమ్మ (స్త్రీ ప్రతినిధులు), శ్రీయుతులు జార్నప్ప, నర్సప్ప (నిమ్నజాతులు), రామచంద్రరావు (సంఘసేవకుడు), మాణిక్ రెడ్డి (సహకార ప్రతినిధి).

పటంచెర్వు పంచాయతీ సమితి: శ్రీయుతులు సి. రామచంద్రారెడ్డి, బి. నరసింహారెడ్డి, లక్ష్మణ కుమార్, మల్లయ్య, శ్రీమతులు సి. రామచంద్రారెడ్డి, కృష్ణమాచారి.

ఇండియానుబలపరుస్తూ యుగోస్లావియా, బర్మా పత్రికల వ్యాఖ్యలు

చైనా ప్రవర్తనపట్ల నిరసన

న్యూఢిల్లీ, అక్టో 28

ఇండియా-చైనా సరిహద్దు వివాదాల్నిగురించి వ్రాస్తూ యుగోస్లావియాపత్రిక "పాలిటికా" భారతదేశాన్ని ప్రశాంతంగా ఉండి యీసరిహద్దు కలహాల్ని సహించవలసిందిగా కోరడం అజ్ఞతకాగలదనిపేర్కొన్నది. సహనం ఇప్పటికే ఒకస్థాయి చేరుకున్నదని చరిత్రాత్మకమైన నెహ్రూనాయకత్వపు రాజకీయపు టోరిమి తీవ్రంగా విసివించబడింది అని ఆపత్రికవ్రాసింది. చైనా-ఇండియా సరిహద్దులు అంతత్వరగా సరిచేయబడుతాయన్నది. ముఖ్యసమస్యఅనీ సరిహద్దుల్ని బలప్రయోగంద్వారా మార్చజూచడంతో గొడవపడ్డదిందనీ యుగోస్లావియా పత్రిక పేర్కొన్నది.

బర్మాపత్రికల తీవ్ర నిరసన

చైనావారు యాజమాన్యపు హద్దులను మీరి ప్రవర్తించారు కనుక లడక్ సంఘటన న్యాయమైనది కాకపోవడమేకాక క్షంతవ్యంకూడా కాదు అని బర్మా పత్రిక "న్యూలైట్ ఆఫ్ బర్మా" వ్యాఖ్యానించింది. పంచశీలకు చైనా విరుద్ధంగా ప్రవర్తించినందున ఆసియాప్రజల్లో అసంతృప్తియేకాక భారత కమ్యూనిస్టుల్లో వీలికలేర్పడ్డాయని ఆపత్రిక వ్రాసింది. రంగూన్‌లోని ఆంగ్ల పత్రిక "గార్డియన్" భారతీయుల్ని ఉద్రిక్తులు కావద్దని ప్రధాని నెహ్రూ సలహాఇస్తూ అనుసరిస్తూన్న విధానం చాల విజ్ఞతతో కూడినదని వ్రాసింది. ఎలప్రయోగాన్నినిరోధించి చైనా వైపుకొరిగి తేకప్ప సమాలోచనలకు వీలులేదని ఇండియా దృఢంగా భావిస్తే దానికి అనుగుణమైన రక్షణ చర్యలు గైకోవాలని ఇండియాకు మిత్రరాజ్యాలు శత్రురాజ్యాలు అనుకుంటున్న వాటిపట్ల విధానాల్లో మార్పులు తేబడాలనికూడా ఆపత్రిక సూచించింది.

జన్నారం పంచాయతీ అధ్యక్షుని అరెస్టు

కొత్తగూడెం, అక్టో 28

పాల్వంచ తాలూకాలోని జన్నారం పంచాయతీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఒక సభ్యుని-ఒక వ్యక్తిగత వివాదంలో యిద్దరు గ్రామస్థుల మధ్య అక్రమంగా విచారణ జరిపారనే ఆరోపణపై-పోలీసులు అరెస్టుచేసి ఆతరువాత జామీనుపై విడుదల చేశారు.

గ్రామస్థులు నేరంచేశారని భావించి వారికి జరిమానాలు విధించి అవి చెల్లించడంలేక సెక్యూరిటీలు యివ్వడం జరిగేవరకూ నిర్బంధించారట. ఆతరువాత జరిమానా చెల్లించగా బాన్ని పంచాయతీ నిధిగా జమకట్టారట.

కొత్తగూడెం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ దర్యాప్తు చేస్తున్నారు. (సి. టి. ఐ.)

తాండూరు, అక్టో 28

తాండూరు పంచాయత్ సమితి ఎన్నికలు 21 వ తేదీన డిప్యూటీ కలెక్టరు పర్యవేక్షణలో జరిగి యీ దిగువ వారు ఎన్నికైనారు:

మాణిక్యరావు, కస్తూరిబాయి, అంతయ్య, బిలోహియా, నరసమ్మ, బిచ్చిరెడ్డి. వీరంతా కాంగ్రెసువాదులే. వీరిని రెవెన్యూ మంత్రి శ్రీరంగారెడ్డి పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఎన్నిక చేశారు.

భద్రాద్రివద్ద గోదావరి వంతెన నిర్మాణం

వచ్చేనెలలో ప్రారంభమౌతుందని ముఖ్యమంత్రి: సురక్షిత ప్రాంతానికి ఏటూరునాగారం మార్పు

వరంగల్, అక్టో 29

గోదావరి నదిపై భద్రాచలం వద్ద వంతెన నిర్మాణం వచ్చేనెలలో ప్రారంభింపబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న వరంగల్ జిల్లాలోని ఆదివాసి గ్రామం ఏటూరునాగారంలో ప్రసంగిస్తూ తెలియబరిచారు.

ఏటూరునాగారం పంచాయత్‌కమిటీ వారు ముఖ్యమంత్రికి ఒక స్వాగత పత్రం సమర్పించారు. గోదావరి వరదలవల్ల ఏటూరునాగారం గ్రామస్థులు ప్రతియేటా చాలా నష్టపోతున్నందున ఆ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాల్సిందిగా స్వాగత పత్రంలో అభ్యర్థించబడింది.

ముఖ్యమంత్రి జవాబిస్తూ గోదావరి నది వరదలవల్ల ఏర్పడుతున్న నష్టాన్ని ప్రభుత్వం గమనిస్తున్నదనీ యీ యేడాది వరదల నిరోధానికై 10 లక్షలు మంజూరు చేయబడ్డాయనీ భద్రమైన ప్రదేశంలో 800 ఎకరాల భూమి సేకరించబడినందున ఏటూరునాగారం గ్రామం అక్కడకు మార్చబడగలదనీ వివరించారు. గ్రామ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాల కల్పనకై ముఖ్యంగా సంచార వైద్యయానిట్ల బాట్టాలా కృషి జరగాలని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి నిన్న వరంగల్‌లో కుటీరలఘు పరిశ్రమల సహకార సంఘాన్ని సందర్శించారు. నగరంలోని కలప సీజనింగ్ ప్లాంటు, వడ్రంగం కమ్మరం కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. ములుగులోని కళలు చేతివృత్తుల కేంద్రాన్ని, వెంకటాపురంలోని టస్సర్ విత్తన కేంద్రాన్ని, సాల్వాయిలోని సిల్కు-పారలను, తడవాయిలోని ఆదివాసి పాఠశాలను ముఖ్యమంత్రి సందర్శించారు.

భారతీయ జనసంఘం

సమష్టి వ్యవసాయ నిరోధోద్యమము

పొదిలి, అక్టోబర్ 28

యీ క్రింద కనపరచిన గ్రామములలోనికి భారతీయ జనసంఘ కార్యకర్తలు వెళ్ళి బహిరంగ సభలు మరికొన్ని గ్రామములలో రైతులను సమావేశ పరచి, సహకార వ్యవసాయ విధానము వలన రైతులోకానికి, కూలీ ప్రజలకు వాటిల్లు ముప్పులను విశదముగా వివరించి ఆయా గ్రామములలో సహకార వ్యవసాయ నిరోధ సమితుల నేర్పరచిరి.

(1) పొదిలి తాలూకాలోని కుంచెపల్లి గ్రామములో రైతులను, కూలీలను సమావేశ పరచి, ఆ సమావేశములో కుంచెపల్లి జనసంఘ కార్యకర్తియగు గునుపూడి వెంకటసుబ్బయ్య (నేటివ్ డాక్టరు) సమష్టి వ్యవసాయ విధానము వలన రైతులకు తరతరాలుగా భూమి మీదగల హక్కులు నశించిపోవుననియు, అందువలన రైతులకు వ్యవసాయ విధానములో శ్రద్ధ తగ్గుననియూ, శ్రద్ధ తగ్గిన పంటలు తక్కువగా పండుననియూ, పంటలు తక్కువగా పండిన జామము దర్పడుననియూ, రైతులు తప్పకుండా,కూలీలుగా మారగలరనియూ, కూలీలు రైతులుగా మారజాలరనియు గంభీరముగా వుపన్యసించిరి. తదుపరి యీ సమితికి అధ్యక్షుడుగా కామిరెడ్డి సుబ్బారెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ జి. వి. సుబ్బయ్యగార్ని, సభ్యులుగా (1) మేడం వెంకటరెడ్డి (2) గొట్టం సుబ్బయ్య (3) కాకర్ల కోటయ్య (4) పాతెళ్ళ చిన్న చెంచుగార్ని ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. యిందుకు సరియైన నకలు నొకదానిని రాష్ట్రపతియగు బాబూ రాజేంద్ర ప్రసాద్‌గార్కి పంపుకొనిరి.

టెండర్ నోటీసు

"క్రిష్ణపట్నము రేవులో అప్రోచ్ రోడ్డుపై కల్వర్టు కట్టుటకు" గాను కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోర్టు ఆఫీసు సీలువేసిన టెండర్లను 17-11-1959 తేదీ సాయంత్రం 3 గంటలవరకు స్వీకరిస్తారు. టెండరు పత్రములను 24-10-59 తేదీ నుండి 16-11-59 తేదీ వరకు ఆఫీసు వేళలలో దరఖాస్తుతో రూ. 11-22 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. టెండరు పత్రముల ఖరీదు యెట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

ఎర్నెస్టుమనీ డిపాజిటు రూ. 800/-

స్టేటుపోర్టు ఆఫీసు, కాకినాడ, 16-10-59

(సం) ఎ. యస్. జి. డ్రేవ్, స్టేట్ పోర్టు ఆఫీసు ఇన్‌చార్జి.

మూసీ ప్రాజెక్టుక్రింద వ్యవసాయ అభివృద్ధి

రైతులకు ఆర్థిక సహాయంగూర్చి రిజర్వుబ్యాంక

కాలింపాంగ్-డార్జిలింగు ప్రాంతాలలో భద్రత ఏర్పాటు

ఇండియా, చైనా సరిహద్దు సంఘటనల దృష్ట్యా పశ్చిమబెంగాల్ ప్రభుత్వ కట్టు దిట్టాలు

కలకత్తా, అక్టో 28

ఈమధ్య జరిగిన ఇండియా, చైనా సరిహద్దు సంఘటనల దృష్ట్యా కాలింపాంగ్ డార్జిలింగ్ ప్రాంతాలలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వము భద్రతా చర్యల హెచ్చించినది.

పశ్చిమబెంగాల్ హోమ్ మంత్రి కె. పి. ముఖర్జీ వారిమురోజుల పాటు సరిహద్దు ప్రాంతాల పర్యటించి వచ్చారు. కొందరు ఈ సరిహద్దు ప్రదేశాలలో గాలికబుర్లు వ్యాపింపచేసి ఆందోళన సృష్టించ నలచారని కాని అధికారులు తగుచర్యల తీసుకొన్నారని వీరు తెలిపారు.

ముఖర్జీవెంట ఈ పర్యటనలో పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ మరియు ఇతర అధికారులు ఉన్నారు. కాలింపాంగ్‌లో 15 వందల టిబెటు కాందిశీకులున్నారు. ఈ ప్రాంతములో యితర జాతులవారు గూడా లేకపోలేదు. నాలా కాళు లింపాంగ్ ద్వారా జరిగే ఇండో టిబెటు వాణిజ్యం పూర్తిగా ఆగిపోయినది. ఇందువల్ల పలువురు నిరుద్యోగానికి గురియయినారు.

కడప మున్సిపల్ చైర్‌మన్

కడప, అక్టో28

కడప మున్సిపల్ కౌన్సిల్ చైర్‌మన్‌గా మహమ్మద్ రహమతుల్లా సాహెబ్ కాంగ్రెసు ఎన్నికయినారు. ఈతనికి 15 ఓట్లురాగా ఈతనితో పోటీచేసిన జమాల్ ఖాన్‌కు ఏడుఓట్లు వచ్చినవి. ఈతను ఈస్థానానికి ఎన్నుకోబడటం ఇది మూడవసారి.

మిస్టర్ జార్జ్ వి. బట్
(మహబూబ్‌నగర్ కలెక్టర్)
గారిట్లు వ్రాయుచున్నారు.
డాక్టర్ లుఖ్మాన్‌గారు మంచి అనుభవముగల నేత్రపరీక్షా నిపుణుల కుటుంబములోని వ్యక్తి, వీరు హైదరాబాదు రాష్ట్రములో చాలా సంవత్సరముల నుండి సేవచేయుచున్నారు. కంటిపరీక్ష కొరకు చాలా విలువగల నూతన పరికరములు ప్రజావసరమునకై తెప్పించినారు. నేను కూడా డాక్టర్ లుఖ్మాన్‌గారిచే నేత్రపరీక్ష చేయించితిని. ఈ ప్రకారము వారి అనుభవ పరీక్షవల్ల నాకు చాలా నమ్మకగలిగినది. నిజానికి వీరు అమోఘ నేత్ర పరీక్షకులు.

డాక్టరుగా ఉండండి
గృహంలోవుండి, పోస్టల్ ట్యూషన్ ద్వారా, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీ నుండి డిప్లొమా సర్టిఫికెటు పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:-
Indian Institute of Homeopathy,
(w-30 Gopalbagh,
AMRITSAR.

Shyamala
చిత్రవిచిత్రమైన కవి మోహపడును. మరియు స్వర్గానందము పొందును!
మీరు కల్పించునది స్వర్గానందమని మీ బుద్ధి తెలుపును!!
మనః కల్పితమైన రెక్కలమీద ఎగురక, భూమిమీద మీ పాదములతో స్థిరముగా ఉండండి!!!
చూడండి
వి. శాంతారామ్ వారి
నవ్ రంగ్
పంచరంగుల చిత్రం
తా॥ సంధ్య- మహిపాల్-
వందన- ఆగ.
8 వ సంయుక్త వారం నడుచుచున్నది.
ప్రభాత్ ప్యారడైజ్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 6-15, 9-30 గం॥
శుక్ర, శని, ఆదివారములు
కలవు దినములలో మ్యాటినీ సా॥ 3-00 గం॥
స్త్రీలకు ప్రత్యేక స్థలము కలదు.
ఫ్రీ పాస్‌లు చెల్లనేరవు.

వికారి నం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి
ప 12-41 ఉప రా 7-46
రా వ 9-39 ము: 5-2 వరకు
(శాలివాహన శకము: 7-8-1881)
1959 అక్టోబరు 29 గురువారము

తెల్లచొక్కాలవారు

"కోరాపుట్ జిల్లాలోని ప్రజలు సింహములకు భయపడరు. కాని వారికి విట్టణవాసులంటే భయము. చదువుకొని, తెల్లగుడ్డలు వేసుకొని కనుపించువారిని చూడగనే వారు భయకంపితులగుదురు. ఎందుకనగా, వారు గ్రామీణుల చెంతకు అనేక నెపములతో వచ్చి, గ్రామీణులను పీల్చి పిప్పిచేయుచుందురు. పట్టణవాసులకు కాయకష్టము చేయుట తెలియదు."

---వినోబా.

గోలకొండ
పత్రిక
ఫోన్. నెం. 3280
1959 అక్టోబరు 29
గురువారము

మన రాష్ట్రములో రోడ్ల పరిస్థితి

మన రాష్ట్రములో రోడ్ల పరిస్థితి బాగుగా లేదని మాకు జిల్లాలనుండి వార్తలు వచ్చుచున్నవి. గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులలో రాకపోకల సౌకర్యాలు ముఖ్యమైనవి. ఈ సౌకర్యాలను అభివృద్ధి చేయుట కొరకు ప్రభుత్వము మరియు స్థానిక పరిపాలనా సంఘాలు ప్రత్యేక శ్రద్ధతో కృషిజేయవలసియుండును. ఈనాటికిని రాకపోకల సౌకర్యాలు సరిగా లేని గ్రామాలు మన రాష్ట్రమున, విశేషించి తెలంగాణమున ఎన్నియో కలవు. వేసవికాలములోనే బస్సులు ప్రవేశింపజాలని దుర్గమ ప్రదేశాలు ఎన్నియో కలవు. వానకాలములో యీ ప్రదేశాలకు వెళ్లివచ్చుట అత్యంత కష్టసాధ్యమైన కార్యము; ఎద్దు బండ్లుకూడ సరిగా వెళ్ళజాలనందువలన కాలినడక తప్ప గత్యంతరము లేని పరిస్థితిగల పల్లెటూళ్లు యీ ప్రాంతమున కలవు.

కొన్ని సందర్భాలలో రోడ్ల సౌకర్యాలు ఉన్నప్పటికిని యీ రోడ్లు మంచి స్థితిలో లేకపోవుట జరుగుచున్నది. ప్రతి సంవత్సరము రోడ్డును బాగు చేయుట అనివార్యమగుచున్నది; సంవత్సరానికి కొన్ని నెలలైనను రోడ్లు ఉపయోగపడని నిదర్శనాలు చూపించవచ్చును. పట్టణాల పరిసర ప్రాంతాలలోనే యిటువంటి పరిస్థితి గోచరించుచుండగా, దూర ప్రదేశాలనుగూర్చి వేరుగా వివరించవలసిన అవశ్యకత లేదు. లోకల్ ఫండ్ రోడ్లు చక్కగా కాపాడబడుటలేని నిదర్శనాలను చూపించవచ్చును. మరమ్మతు కొరకు ఖర్చు జరుగుచున్నప్పటికిని, రోడ్డు మాత్రమే యథాప్రకారముగనేయున్న ఉదాహరణలు కలవని మాకు వివిధ ప్రాంతాలనుండి వార్తలు చేరుచున్నవి. రోడ్ల నిర్మాణశాఖ యీ విషయమై పరిశీలించి తగు శ్రద్ధ వహించవలసియుండును.

రెండు రోజుల క్రిందట మా పత్రికలో వరంగల్ నుండి ఒక విలేఖరి వ్రాసి పంపిన వార్త యొకటి ప్రకటితమైయుండెను. ఈ వార్తలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలోని రోడ్ల పరిస్థితి చిత్రింపబడినది. ఈ చిత్రము ఇతర జిల్లాలకు, ముఖ్యముగా తెలంగాణ జిల్లాలకు వర్తించుచున్నదని గూడ చెప్పవచ్చును. నల్లగొండ జిల్లాలోని కొన్ని ప్రదేశాలు అత్యంత దుర్గమములుగానున్న సత్యము మా అనుభవములోనికి వచ్చినది. అభివృద్ధి చెందిన తాలూకా యని చెప్పదగిన సూర్యాపేట తాలూకాలోనే రోడ్ల పరిస్థితి సంతృప్తికరముగా లేని పరిస్థితి అందరికి తెలిసియే యున్నది. ఇక రామన్నపేట తాలూకాలోని గ్రామాల పరిస్థితినిగూర్చి వేరుగా చెప్పవలసిన అవశ్యకత లేదు. వరంగల్ విలేఖరి వ్రాసి పంపిన వార్తలోని "...ప్రతి సంవత్సరము ప్రభుత్వము లక్షలకొలది రూపాయలను మంజూరు చేసినప్పటికిని, వరంగల్ జిల్లాలోను, యీ జిల్లాకు అంటియున్న ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలోను రోడ్లు యేమాత్రము బాగుగాలేవని చెప్పవచ్చును. ఏ రోడ్డు చూచినను గతుకులు, బొందలు, కారు కాదుగదా, చివరకు రెండెడ్ల బండికూడ పోవుటకు వీలు లేదు... భారత ప్రధాని శ్రీ నెహ్రూ వరంగల్‌కు వెళ్లిన సందర్భములో వరంగల్ నుండి మామునూరుకు అనగా అయిదు మైళ్ల దూరము రోడ్డు బాగుచేయబడినదేకాని వరంగల్ నుండిఖమ్మం వెళ్లే రోడ్డు, హన్నకొండనుండి ములుగ్, ఏటూర్‌నాగారం, కరీంనగరము వెళ్లు రోడ్లు బాగు చేయని కారణముగా నడువటానికి వీలు లేకుండా యున్నవి" అను సంగతులు గమనించదగియున్నవి.

వరంగల్, ఖమ్మం రోడ్డు మీదను, వరంగల్ ములుగు రోడ్డుమీదను ప్రయాణము చేయు అనుభవము యీమధ్య మాకు కలిగినది. ఈ రోడ్ల పరిస్థితి యేమాత్రము బాగుగా లేదు. వరంగల్, హైద్రాబాదు తారు రోడ్డుకూడ తృప్తికరముగా లేదు. ముఖ్యమైన యీ రోడ్ల పరిస్థితియే యిట్లుండగా, గ్రామ ప్రాంతాలలోని రోడ్ల పరిస్థితి యెట్లుండునో ఊహించుకొనవచ్చును. ఈవిధముగా తెలంగాణ ప్రాంతమున రోడ్లను బాగు చేసి, క్రొత్త రోడ్లను నిర్మించి, రాకపోకల సౌకర్యాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత కలదు.

పాద్‌నగర్ పంచాయతి సమితి బ్లాకు

పాద్‌నగర్, అక్టో 28

ఈనెల 8వతేదీ నుంచి 17వ తేదీ వరకు పంచాయతీదార్ల శిక్షణ తరగతులు విశాల పరపతి సంఘములో జరిగెను. శిక్షణంగు యందు4సహకార సంఘముల యొక్క పంచాయతీదార్లు పాల్గొనిరి. శ్రీ మల్లప్ప విశాల పరపతి సంఘ అధ్యక్షులు శ్రీ రామస్వామి లేబర్ కాంట్రాక్టర్ కోఆపరేటివ్ సొసైటి సెక్రెటరీ, మరియు శ్రీ జి. లింగయ్య ఉన్నిపారిశ్రామిక సహకార సంఘము సెక్రెటరీ తరగతులు విజయవంతముగా నడుపుటయందు శ్రద్ధవహించిరి. శ్రీ అంతయ్య కోఆపరేటివ్ ఇనస్పెక్టర్ సహకార విద్యా పరిబోధకుడు, ఉత్సాహముగా బోధించుచు తుదిరోజు పరీక్షలుగూడ జరిపిరి. వీరుగ్రామములు తిరిగిసహకార సంఘ సభ్యులకు గూడ శిక్షణంగు ఇచ్చుటయందు నిమగ్నులయి యున్నారు.

సమగ్రమైన భూసంస్కరణల బిల్లు

లాభకారి కాగలదని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి వివరణ

(స్వ.వి)

గుంటూరు, అక్టో 28

"ప్లానింగ్ కమిషన్‌వారు భూ సంస్కరణల విషయంలోను, భూ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లు విషయములోను నేటి న సూచనలు అనుభవం అంతగా లేని రోజులలో వచ్చినట్టివి. వదయినప్పటికీ కమతాల గరిష్ఠ పరిమితికి సంబంధించిన బిల్లుఒక్కటే అమలు జరిగితే సంతృప్తికరముగా ఉండదు. గనుక భూసంస్కరణలు మొత్తానికి సంబంధించిన బిల్లుమాత్రమే అందరికీ మేలు కలిగిస్తుంది. వేరే వేరే బిల్లు వలన అందరికీ లాభంచేకూరదు. అందుకని ఈబిల్లుతో పాటు కౌలుదారీచట్టం గూడా డిసెంబరు నెలలో జరుగనున్న అసెంబ్లి సమావేశంలో ప్రవేశ పెట్టబడుతుంది" అని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఈమధ్య గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ వారొసగిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ అన్నారు.

కౌన్సిల్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు (సెక్షన్ 12 (6) జి.ము.ఆక్టు) అయిన శ్రీ కె.నాగయ్య మంత్రిగారికి స్వాగత పత్రం చదివి సమర్పించారు.

అభ్యంతరకరంగానిరెవిన్యూపోరంబోకులను నిరుపేద కుటుంబాలకు మంజూరు చేయించవలసిందనీ, మునిసిపల్ పరిహద్దులలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను మునిసిపాలిటీకి ఇప్పించవలసిందనీ, డ్రెయినేజి స్కీమును వెంటనే మంజూరు చేయించుమనీ మంత్రిగారిని వినతిపత్రంలో కోరడం జరిగింది.

శ్రీ కె. నాగయ్య మాట్లాడుతూ అత్యంత పురాతనమూ, అత్యంత చరిత్ర ప్రసిద్ధమూ, ప్రముఖ వర్తక, వైజ్ఞానిక, విద్యాకేంద్రమూ అయినట్టి గుంటూరు నగరంలో డ్రెయినేజి పథకం ఇంకనూ అమలుజరగకపోవడం చాలా శోచనీయమని, కనుక వెంటనే ప్రభుత్వము వారు ఈవిషయం ఆలోచించాలని అన్నారు.

అనంతరం మంత్రి శ్రీ కె.వి.రంగారెడ్డి గుంటూరువంటి మహానగరంలో మునిసిపాలిటీ తరపున తమకు సన్మానము జరగటమనేది ఎంతో ఆనందదాయకముగా ఉన్నదనీ అంటూ తమ అభివందనాలు తెలయజేశారు.

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల విషయం ముచ్చటిస్తూ అవి అధికార వికేంద్రీకరణకు చిహ్నాలనీ, ప్రజలకు అధికారాన్ని ఇవ్వటానికే ఇవి ఏర్పడనున్నవనీ, కాని వీని సక్రమ నిర్వహణ విషయంలో కొందరికి అనుమానాలు, భయాలు, అపోహలుఉన్నవనీ, ఈమధ్య భారతప్రధాని నెహ్రూ షాద్‌నగర్‌లో పంచాయతీ సమితికి ప్రారంభోత్సవము చేస్తూ స్థానికసంస్థలకు అధికారాలివ్వటంలోసందేహించవలదనీ, అధికారాలకు ప్రజలలవాటు కావాలని అన్నారనీ, ఏదయినప్పటికీ అధికారాలు ప్రజల కప్పగించటం వల్ల వచ్చే నష్టాలను కష్టాలను మనం భరించాలనీ అది తప్పదనీ అన్నారు.

శ్రీ కె.వి. రంగారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"అధికారాలివ్వటంతోనే వారు బాధ్యతవహించటానికిపూనుకొంటారు డబ్బు విషయమయిన బాధ్యత వారికుండాలి. అన్ని బాధ్యతలు నెత్తినపడే టప్పటికి వానినిసక్రమంగా నిర్వర్తించటానికిప్రజలుపూనుకొంటారు; తప్పులు గూడా వారు చేస్తుంటారు. దిద్దుకుంటారు తరువాత. ఈ కార్యక్రమంవల్ల పరిపాలనా దక్షత గూడా అలవడుతుంది. మొత్తంమీదఇదంతాబ్రహ్మాండమయిన కార్యక్రమం. ఇది విజయవంతం కావాలి. అప్పుడేగాంధీజీకలలుగన్న గ్రామరాజ్యం అమలునకువస్తుంది అన్ని గ్రామాలు అన్ని ప్రాంతాలు కళకళ లాడుతూ ఉన్నప్పుడే రామరాజ్యం. దాన్నే మనం నిర్మించుకోవచ్చును. అదే మన ఈనాటి కృషి. కాని ఈకృషి సఫలీకృతం గావాలి. మనం ఈ సందర్భంలో ఒక అంశము గుర్తుంచుకోవాలి. మనం ఎంతవరకు నిష్కామకర్మ చేయమో, ఎంతవరకు నీతి నిజాయితీలకు దూరంగా ఉంటామో, ఎంతవరకు త్యాగంచేయమో అంతవరకు మనకుపతనంతప్పదు. అంతవరకు మనది క్రిందికి పోకతప్పదు. ఇది మాత్రం వాస్తవం.

ఈసమితులనుసదుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. అది నెరవేరేటట్లు చూడాలి. అందరి అభివృద్ధికి పాటుబడేవారినే ఈ సమితులకు ప్రతినిధులుగా పంపాలి. ఓటుఅమ్ముకొనేవారు గ్రామ క్షేమానికి పాటుపడరు. కనుక జాగ్రత్త" అని అన్నారు.

పంచాయతీ సమితులకు పోటీ చేస్తున్న వారిలో కొందరు జాతీయ విస్తరణ సేవాకేంద్రం తాలూకు ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు చెప్పబడుతున్నదనీ, ఇంతకన్నా దురంతం అక్రమం వేరొకటిలేదనీ, కాని ఈ రకమైన చర్య వినాశనానికే దారి తీస్తుందన్న విషయం జ్ఞాపకముంచుకోవాలని మంత్రి అన్నారు.

అనంతరం డ్రెయినేజీ స్కీము విషయం ప్రసంగిస్తూ, డ్రెయినేజీస్కీముల వంటి అత్యంత ప్రధానమైన స్కీముల నిర్వహణకు స్థానికంగాగల ప్రజలే తోడ్పడాలని, అతర్వాత నే ప్రభుత్వం ఏమఖునా గ్రాంటు అంటు ఇస్తుంటుందనీ, కొన్ని సార్లు కేంద్ర ప్రభుత్వం గ్రూడా గ్రాంటులిస్తుంటుందనీ వరంగల్ విషయంలో అలాగే జరిగిందనీ అన్నారు.

గరిష్ఠ పరిమితి అనేదిభూమికే గాని డబ్బుకు గాదని, కౌలుదారీ చట్టానికి గరిష్ఠ పరిమితి బిల్లు ఈరెంటికి కేంద్రం నుంచి అవసరమైన మంజూరు పొందటం గూడా జరిగిందని మంత్రి అన్నారు.

ఆక్రమణల విషయం ప్రసంగిస్తూ భూమిని ఆక్రమించుకొన్న వారిని అక్కడ్నుంచి తొలగించటానికి గాని, లేక వారి వేరేపట్టాలంటూ ఇవ్వటానికి గాని తోడ్పడటానికి ఈమధ్య ఒక ఉత్తరువు అమలునకు వచ్చిందనీ, దాని వల్ల ఈ విషయాలన్నీ ఒక 6 నెలల కాలంలో సక్రమంగా పరిష్కారం కాగలవని అన్నారు.

మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఇంకను అనేక విషయాలనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ తెల్లాకులజాలయ్య ఎం.ఎల్.ఏ. వందన సమర్పణతో సభాసమాప్తమయినది.

సభకు పూర్వం శ్రీ కె. వి. రంగారెడ్డి భూసంస్కరణల విచారణ కేర్పడిన సెలక్టు కమిటీ సమావేశములో మాట్లాడారు. అక్కడ శ్రీయుతులు ప్రగడకోటయ్య, పావిలాల గోపాలకృష్ణయ్య, మంతెన వెంకట్రాజు, ప్రభృతులుతమతమసూచనలుచేశారు. సెలక్టు కమిటీ సభ్యులచేగానిరాబడిన కార్మిక వ్యవసాయక రాయబారవర్గం వారి మాటలను గూడా మంత్రిగారు విన్నారు.

ఈసమావేశం కలెక్టరు ఆఫీసులో జరిగింది.

గుంటూరు పట్టణ 6వ మండల కాంగ్రెసు సంఘం

గుంటూరు, అక్టో 28

పై సంఘానికి యీ దిగువవారు వర్కింగు కమిటీ సభ్యులుగా నియమించబడినారు:

ఉపాధ్యక్షులు:- మాదిరెడ్డి బ్రహ్మయ్య, కార్యదర్శి:- తెల్లాకుల కోటేశ్వరరావు, జైజరదు:-పాదిర్తిరత్నం. సభ్యులు: యమ్. మాదె, బి. నారాయణసింగ్, కొత్తమాసు వెంకటేశ్వర్లు.

రాయపూరు పట్టణంలో చిరుతపులి బెడద

రాయపూర్, అక్టో 28

రాఘుపూర్ పట్టణములో గత రాత్రి ప్రవేశించిన చిరుతపులి తప్పించుకొని పారిపోయే ముందు పోలీసు కానిస్టేబుల్‌తో సహా ఇద్దరిని గాయపరచినది. దీనిని తొలుత ఒకబాటసారి చూచాడు, అతన్ని ఇది గాయపరచినది.

ఆకాశవాణి- పాఠశాలా విద్యార్థులకార్యక్రమాలు

హైద్రాబాద్, అక్టో 28

పాఠశాలా విద్యార్థుల కొరకు మధ్యాహ్నం గం- 3-45- 4-15ల మధ్య విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమాలు నడుస్తున్నాయి. మంగళ, బుధ వారాలలో ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. గురు శుక్ర వారాలలో మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు యీ కార్యక్రమాలు ఏర్పాటయినవి. సామాన్యంగా ఆ సమయంలో ఆఖరి పీరియడు జరుగుచూడంటుంది. ప్రభుత్వ ఆదేశాను సారము ఆ పీరియడు రేడియో పీరియడుగా నిర్ణయించబడింది. పిల్లలు ప్రసార విశేషాలను వినడానికి ఆ సమయం ఎంతో అనుకూలంగా వుంది. బాలురు, బాలికలు కూడా రేడియో కార్యక్రమాలను యెంతో ఉత్సాహంతోను, ఆసక్తితోను వింటూవుండడం నేను గమనించాను. సాంఘిక శాస్త్రము, విజ్ఞాన శాస్త్రము తెలుగు సాహిత్యము వీటికి సంబంధించినవిగా వుంటున్నవి. యీ కార్యక్రమాలు సోమవారములు మాత్రం 15 రోజులకొకసారి పాఠశాలల విద్యార్థుల కొరకు ప్రసారాలు వస్తున్నాయి.

ఇంగ్లీషు కార్యక్రమాలను ప్రొఫెసర్ గిడియన్, రివరెండ్ రోలండ్స్ ప్రొఫెసర్ వెలింగ్‌హామ్ మొదలయిన విద్యావేత్తలు సమర్థులు నిర్వహిస్తున్న కారణాన అవి ఎంతో ఆకర్షణీయంగా ఉండడమేగాక ఉపయోగకరంగా ఉంటాయి. భాష, శైలి మిక్కిలి సులభంగా ఉండడం మూలంగా విద్యార్థులు అర్థం చేసుకోగలుగుతూ ఉన్నారు.

తెలుగు సాహిత్యానికి సంబంధించిన కార్యక్రమాలు చాలవరకు కథల రూపములో వస్తున్నది కాబట్టి పిల్లలీ కథలు వినడానికెంతో శ్రద్ధ చూపుతున్నారు.

ఈ కార్యక్రమాలన్నిటిలోను విజ్ఞాన శాస్త్రానికి సంబంధించినవి మాత్రం పిల్లలంత శ్రద్ధగా వినడానికి అనువయినవిగా వుండవు. ఆ కార్యక్రమాలు ఎంత ఆకర్షణీయంగా వుండడానికి వీలులేదు కూడాను. క్లాసులో అయితే బోధన ప్రయోగపూర్వకంగా జరుగుతుంది కాబట్టి కొంతఆకర్షణీయముగా చేయవచ్చునుగాని రేడియోలో చెప్పేటప్పుడు అలా చేయడానికి అవకాశములేదు. కాని ఆ కాశవాణి వారు ఏర్పాటుచేసిన విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలు డిపార్టుమెంటల్ సిలబసునాధారము చేసుకొని నిర్ణయింపబడ్డవి. కాబట్టి ఆ ప్రసారాలవల్ల లభించే జ్ఞానము విద్యార్థులు పరీక్షలో కృతార్థులు కావడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి అవిగూడ శ్రద్ధగా వినడానికి అవకాశంఏర్పడింది.

సాంఘిక శాస్త్రానికి సంబంధించిన కార్యక్రమాలు గూడ సిలబసు హెడ్డింగ్స్‌కు సంబంధించినవిగాను, సన్నిహిత మయినవిగాను వుండడము మూలాన అవి నాటకాల రూపంలో వస్తున్నవి- కాబట్టి వాటినిగూడ విద్యార్థులు శ్రద్ధతో వింటున్నారని చెప్పవచ్చు.

ఈ సంవత్సరము ఆకాశవాణివారు విద్యార్థులకొరకువారానికొకసారివదో ఒక కథచెప్పే ఏర్పాటుచేశారు. ఉన్నత మాధ్యమిక పాఠశాలా ప్రసారాలలో ఈ కథలు వస్తున్నవి. కథలంటే పిల్లలకిష్టం. అందుకని విద్యార్థులు యీ కథ కొరకయినా యీ ప్రసారాన్ని వినడం సంభవిస్తున్నది.

బండారు నాయకే హత్యానేరం

ముద్దాయిల్ని కోర్టుకు తీసుకొనిరాగా పెద్దపెట్టున గేలిచేసిన ప్రజాసమూహం

కొలంబో, అక్టో 28

స్వర్గీయ బండారు నాయకే హత్య కేసుతో సంబంధం ఉన్నట్లు అనుమానించబడిన ఐదుగురిలో ముగ్గురిని నేడు కోర్టుకు తీసుకొని వచ్చినప్పుడు అచ్చట చేరిన ప్రజాసమూహం వారిని హేళనచేసి పెద్దగా గోలచేసింది. ఆ ముగ్గురినీ తిరిగి నవంబర్ 30 వరకు రిమాండ్ చేశారు.

సాయుధ పోలీసులు కోర్టు ప్రాంతంలోనికి ఎవరినీ రానివ్వకుండా చేశారు. పెద్ద వర్షంవచ్చినా లెక్కచేయక జనసమూహం కేకలువేస్తూ అక్కడ మూగింది. వారి ముఖాలు కనబడగానే పెద్దపెట్టున ప్రజలు హేళన చేశారు.

నేడు కోర్టుకు గొనిరాబడిన ముగ్గురూ కెలనియా బౌద్ధదేవాలయ ప్రధాన అర్చకుడు మపిటిగామాబుద్ధరఖిత, ఆయుర్వేద వైద్యుడు పి. అమరసింఘె. వ్యాపారి హెచ్.పి. జయవర్ధనె.

మిగిలిన యిద్దరూ-బండారు నాయకేను తుపాకితో కాల్చినట్లు చెప్పబడుతున్న సోమరామథిరో, పోలీసు ఇన్స్పెక్టర్ సూటన్ పెరారాలను కోర్టుకు తీసుకొని రాలేదు. వారు కోర్టుకు హాజరవడానికి కావలసిన ఆరోగ్యాన్ని కలిగిలేరని పోలీసువర్గాల ద్వారా తెలుస్తున్నది.

విశ్వమానవ కల్యాణ దృక్పథ ఆవశ్యకత

వ్యక్తిగత అవసరాల తీర్చుకొనడంతో సంతృప్తి పడరాదని శ్రీ దువ్వూరి నరసరాజు

(స్వ.వి)

గుంటూరు, అక్టోబర్ 28

గుంటూరు పురపాలక సంఘం వారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు విశ్వమానవ కల్యాణాని కుపకరించే దృక్పథ మలవరచుకోవాలనీ, వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవటంతో సంతృప్తి పడరాదనీ అన్నారు.

శ్రీ కె. నాగయ్య- చైయిర్మెన్ సన్మాన పత్రం చదివారు- తెలుగు భాషలో న్యాయ పరిపాలన సక్రమముగా సాగునట్లు చెయ్యాలనీ, స్థానిక పరిపాలన లోపరహితంగా ఉండునట్లు కృషిచేయాలనీ గుంటూరులోలా కాలేజీ పెట్టమనీ శ్రీ నరసరాజు గారిని కోరటం జరిగింది.

అనంతరం శ్రీ దువ్వూరి నరసరాజు తమకు గుంటూరు వంటి ప్రముఖ నగరంలో పౌరసన్మానం పొందటం బాగా ఆనందదాయకంగా ఉన్నదనీ, ఈ గౌరవం- ఈ సన్మానం- తమకు ఒక హెచ్చరికగా ఉండి తమ ధర్మనిర్వహణకు ఎంతో చక్కని దోహదం కల్పిస్తున్నదనీ అన్నారు.

ప్రాంతీయ భాషలో న్యాయపాలన జరుగాలన్న సూచనకు అంగీకారం తెలుపుతూ అది జరిగేవని కాదనీ మన రాజ్యాంగానికి తెలుగు అనువాదం లేదనీ అన్నారు.

స్థానిక సంస్థలలోకి ఎన్నుకొనబడిన సభ్యులు సేవాధర్మంతో వ్యవహరించి అందరి బాగును, అందరి అభ్యుదయాన్ని సాధించటానికి కృషి చేయాలనీ, నిచ్చలయిన ప్రజాసేవకులని పించుకోవాలనీ అన్నారు. రాజకీయవాదు లెన్నెన్ని మాటలు చెప్పినా, ప్రజలు సంఘ సేవకులుగా తయారయి పనులు జరుపుకుపోతే తప్ప దేశం ముందుకు పోదని అన్నారు.

గుంటూరు నగరంతో తమకుగల వెనుకటి సంబంధాన్ని గుర్తుకుతెచ్చి, తమకు గుంటూరు మునిసిపాలిటీ తరపున సన్మానం జరగటం నిజంగా హర్షించదగిన విషయమని చెప్పి, తమ అభివందనాలు తెల్పారు.

శ్రీ వడ్లమూడి గోపాల కృష్ణమూర్తి వందన సమర్పణతో సన్మాన సభ సమాప్తమయినది.

కాఫీ డీలర్స్ సంఘం

ఆంధ్రప్రదేశ్ కాఫీ డీలర్సు సాధారణ సంఘ సమావేశంలో శ్రీ పచ్చిపులుసు సుబ్రహ్మణ్యంగారిని తిరిగి అధ్యక్షులుగా ఎన్నుకొనటం జరిగింది.

ఉపాధ్యక్షులుగా శ్రీ పి. సూర్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ అన్నవరపు సుబ్బారావుగారలు ఎన్నికయినారు.

బులియన్ అండ్ జ్యూయలరీ మర్చెంట్స్ అసోసియేషన్

తి.25-10-1959 సం॥ ఆదివారం తి. గుంటూరు బులియన్ అండ్ జ్యూయలరీ మర్చంట్సు అసోసియేషను తెన

గత సెప్టెంబర్ 25 న బండారు నాయకేను తుపాకులతో కాల్చడం పాఠకులకు విదితమే. కాల్పులు జరిగిన వెంటనే సోమరామా అరెస్టు చేయబడినాడు.

తమ క్లయింట్ల నుండి వివరాల్ని పొందాలంటే వారిని సంకెళ్ళు లేకుండా విడవడం లేదని ముద్దాయిల తరఫున న్యాయవాదులు చెప్పినట్లు తాత్కాలిక ప్రధాన మేజిస్ట్రేట్ ఉదలగామా అన్నారు. ఈవిషయమై తాను శోక్యం కలిగించుకోనన్నారు.

బండారు నాయకే సుకే లో దర్యాప్తు పూర్తయేవరకూ ముద్దాయిల్ని రిమాండులో ఉంచడానికి అనుమతించాలనే పోలీసుల దరఖాస్తుకు మేజిస్ట్రేట్ అధికారం తెలిపారు.

సహకార సేద్యం

సూర్యాపేట ప్రాంతంలో జనసంఘ వ్యతిరేక ప్రచారం

సూర్యాపేట, అక్టోబర్ 28

అఖిలభారత జనసంఘ సహకార సేద్య వ్యతిరేకోద్యమ సందర్భంలో యీ క్రింది గ్రామాలలో ఉదహరించినట్లుగా కార్యక్రమం నెఱపబడినది.

1. ఎల్కారం తా॥ సూర్యాపేట: 12-10-59 వ తేదీన యీ గ్రామములో శ్రీ రెడ్డి, రాంరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సమావేశం జరిగింది. సమావేశంలో కాంగ్రెసు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టబోతున్న సహకార సేద్యాన్ని గూర్చి శ్రీ నెమ్మికంటి సోమశేఖర శర్మ కే నాగేశ్వరరావుగార్లు వివరంగా ఉపన్యసించారు. తరువాత శ్రీ అధ్యక్షులవారు ఉపన్యసిస్తూ సహకార సేద్యం మనదేశ పరిస్థితికి పూర్తి విరుద్ధమని నుడివినారు. ఆతర్వాత సదస్యులంతా సహకార సేద్యాన్ని ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు తీర్మానించిరి. శ్రీ రంగా రెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

2. కుడకుడ తా॥ సూర్యాపేట: శ్రీ భిక్షం రెడ్డిగారి అధ్యక్షతన 18-10-59 న యీ గ్రామంలో సమావేశం పైనపుదహరించినట్లుగా ఆ.భా.జ. వారి ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడినది. సభలో ప్రముఖ శిఖామణులేకాక, శ్రీ కె.నాగేశ్వర్ రావు, సహకార వ్యవసాయములోని సాధక బాధకాలను ప్రజలకు వివరించి చెప్పిరి. అతర్వాత శ్రీ అధ్యక్షులవారు తమ గంభీరోపన్యాసంలో మాట్లాడుతూ, ప్రస్తుత భారతదేశ వ్యవస్థకు సహకార సేద్యం కేవలం నష్టదాయకమని, ఫలసాయం అనుకున్నదానికంటె ఎక్కువ లభింపబోదని, అందువల్ల వేరే సమస్యలు నిరుద్యోగం మొదలుగాగలవి యిప్పటికన్న గమ్యారంగా ఎదుర్కొగలవనిన్నీ నొక్కి వక్కాణించారు. చివరకు సభికులంతా సహకార సేద్యమును పూర్తిగా వ్యతిరేకించారు. కార్యకర్తగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

3. కాసరబాద, తా॥ సూర్యాపేట: నేడు అనగా 14-10-59 తేదీన యీ గ్రామంలో శ్రీ రెడి రెరాంరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సమావేశం జరిగింది. సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ప

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

అక్టోబరు 30 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్(ఎ-8), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు: నిలయవిద్వాంసులు 7-40 గాంధీచర్చ (విజయవాడ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 హైదరాబాద్ వి వలె, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీల కార్యక్రమము (హిందీ), 1-30 ప్రసార టింప బడును, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వి వలె, 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2 తరువాయి)

3-00 రేడియో సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే), 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్ దూ), 6-45-కిన్ (కి), 7-00 తె-వా, 7-15 గాంధీచర్చ (హిందీ), 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాసునుండి రిలే), 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

48.02 (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 8-15 రేడియో సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే): 9-30ప్రసార సమాప్తి.

30.86మీ(9720కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు ఎ వలె, 1-00 నాదధ్వని సంగీత రూపకం, 1-50 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వింజమూరి వరదరాజ అయ్యంగార్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2 (తరువాయి)

3-00 హైద్రాబాదు ఎ వలె, 4-30 ప్రసార సమాప్తి.

60.14మీ(4988కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (విజయవాడ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1మీ, (840కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని (హైద్రాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 ముత్తుస్వామిదీక్షితర్ కృతులు (హైద్రాబాద్ నుండి రిలే), 7-45గాంధీచర్చ, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 లలిత సంగీతం (ఎ-8), 1-50 తె-వా, 2-00గురుగుహప్రసాద మాధురి, 3-00 సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 9-00ఆం-వా, 9-15 అష్టపదులు గీత గోవిందం (ఎ.8), 9-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంపేట గ్రామ సర్వతోముఖాభివృద్ధి

హైద్రాబాద్, అక్టోబర్ 28

వరంగల్ జిల్లా పర్కాల ప్రథమ దళ జిల్లాలలో ప్రథమశిక్షణ పశువైద్య కేంద్రం, పిల్లల పార్కు, బాలవాడి కేంద్రం ప్రారంభించడానికి తగు కార్యక్రమాలు జరిగినవి.

సాయంపేట గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీకాంతరావు పిల్లల పార్కు నిమిత్తం ఒక ఎకరంభూమిని విరాళ మిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి పంచాయతీ సర్పంచ్ శ్రీ కైలాసం కృషి నలన అద్దెలేని భవనం తాత్కాలికముగా ఏర్పడింది.

సాయంపేట మహిళా మండలి ఉత్సాహవంతంగా పనిచేస్తున్నది. ఇంత వరకూ మహిళామండలి కుట్టుపనిలో 50 నుండి స్త్రీలకు శిక్షణ యిచ్చింది. దానికి చేర్చబడిన వయోజన విద్యా కేంద్రంలో పోయిన 20 నుండి స్త్రీలు [illegible]

కొడకండ్ల పంచాయతీ సమితి

హైద్రాబాద్, అక్టోబర్ 28

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు కొడకండ్ల పంచాయతీ సమితి ఎన్నికలలో కాంగ్రెస్ సభ్యులే కొందరు ఎదురు తిరిగి, సమితి అధ్యక్ష స్థానానికి ఆయనకు వ్యతిరేకంగా ఓటుచేసి ఓడించిన కారణంగా, కాంగ్రెస్ సభ్యుల క్రమశిక్షణా రాహిత్యానికి నిరసనగా కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది. శ్రీ రావు సమితి అధ్యక్షస్థానం సంపాదించుకొనడంకోసం ఇతర సభ్యులను మూడగట్టుకొనడంలో నిమగ్నమైనట్లు కూడా తెలుస్తూంది. ఈ ప్రయత్నంలో ఆయన సఫలీకృతుడైతే తప్పకుండా అధ్యక్షస్థానం సంపాదించుకొనవచ్చు ననికూడా అభిజ్ఞుల భావన. (ఆ.వి.)

షంటింగ్ ఇంజన్ తగిలి ఐదుగురు రైల్వేపనివారలకు గాయాలు

సాహిబ్‌గంజ్, అక్టో 28

లెన్‌పాహార్ రైల్వే స్టేషన్‌లో ఒక ఇంజనుకు తగిలించిఉన్న బ్రేక్ వ్యాన్‌కు షంటింగ్ చేస్తున్న ఇంజను వచ్చి తగులడంవల్ల ఐదుగురు రైల్వే పనివారలకు గాయాలు తగిలాయి.

అమ్మకంపన్ను శాఖాధికారుల జులుం

తగ్గించాలని రాష్ట్రప్రభుత్వమునకు శ్రీరోశయ్య విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబరు 28

"రాష్ట్రంలో అమ్మకపు పన్ను శాఖాధికారులజులుం మితాతీతమై పెల్లుబికిపోవుచున్నది. చట్టరీత్యా ఈ అధికారులకు ఇలా వర్తించేందుకు తగిన అధికారంవున్నదో లేదో తెలియదు. కొన్నిప్రాంతములలో వీరి చర్యలు ఎంతవరకు కృతిమించాయంటే అర్ధరాత్రివేళలలో వచ్చి యజమాని లేరనినాసరకు చేయక కాపలా దారునిచేతాళాలు బలవంతంగా తీయించి వున్న పుస్తకాలు అన్నీ కట్టకట్టుకొని తీసుకు వెళుతూ, రేపు ఆఫీసుకువచ్చి తెచ్చుకోండి అనే దనుకపోయినవి. ఇలాంటి చర్యలు ప్రభుత్వం వెంటనే సరిదిద్దే దానికి పూనుకోవాలి. అలా పూనుకొనినపుడు రాష్ట్రవ్యాపారులే ఆత్మరక్షణకై ఇలాంటి అగచాట్లను తుదముట్టించుకొనవలసి వస్తుంది" అని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుంటూరు జిల్లా రైస్ మిల్లర్సు అసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనచేస్తూ రాష్ట్రప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నారు.

"భారత రాజ్యాంగం కనీసం గజదొంగకు కూడా కొన్ని సౌకర్యములు ప్రసాదించినది. వ్యాపారులకురాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, ఈ అధికారుల దురుసుదనంముందు పనిచేయటంలేదు. టిక్కట్టులేకుండా మొదటి తరగతిలో ప్రయాణంచేస్తున్న వ్యక్తిని కూడా రాత్రి 9 గం॥ ల నుండి ఉదయము 6 గంటలలోపల ఎవరూ కనీసం పలుకరించనైనా పిలువలేదు. టిక్కట్టు కలెక్టరుకు అవ్యక్తి వద్ద టిక్కట్టులేదని ఖచ్చితంగా తెలిసినా కూడ 6 గం॥ల తరువాతమాత్రమే అతనిని పరీక్షింప హక్కువున్నది. కాని ఈవ్యాపారుల విషయంలో మాత్రం అలాంటి మినహాయింపులు ఏమాత్రం లేవు. సాలీనా వేలకు వేలరూపాయలు పన్నులు వసూలు పరచి ప్రభుత్వానికి జీత భత్యములులేని సేవకునివలెనిష్ఠామన సేవ చేస్తున్నా వ్యాపారిని మానవునిగా జూడటం ఈరోజుల్లో గగనకుసుమమైపోయింది. రాత్రి 10 గం॥లదనుక వ్యాపారం జేసుకొని ఇంటికి జేరికన్ను మూయగనే తలుపుల దడదడలు వ్యాపారులజీవితాల్లో నిత్యకృత్యాలైపోయినవి. వెంటనే తలుపులు తెరిస్తే ముక్కు మొహం ఎరుగని కొందరు మేము అమ్మకంపన్ను శాఖాధికారులమంటు ప్రవేశం. ఇల్లంతా పోలీసులు దొంగల ఇల్లు తనిఖీచేయటంకంటే నిశితంగా సోదాచేస్తారు. అక్రమ వ్యాపారాన్ని ఋజువుచేసే ఏ ఆధారం లేకపోయినను నిత్యం లెక్కలు వ్రాసుకొనే పుస్తకాలనన్నిటినికట్టకట్టుకొనితీసుకుని వెళతారు. నిత్యం లెక్కలు ఎల్లావ్రాసుకోవాలంటే తిరిగి మేముయిచ్చేదనుక కాగితాలమీద వ్రాసుకోండిఅంటారు, కనీసం ఇన్నిపుస్తకాలునీవద్దనుండితీసుకొన్నామని ఆ వ్యాపారికి ఒక్కరశీదైనా ఇస్తారా? అదుగనే కూడదు. అడిగితే వ్యాపారి దురహంకారిగా గుర్తింపబడతాడు. తాను ఫలానా ఆఫీసరునని ఆనవాలు ఏదైనా వుంటుందా అంటే శూన్యం. మమ్మకంపన్ను శాఖాధికారులం అనేది మాత్రమే వారి నోటి వెంట వినవడేది. ఇలాంటి చర్యలు ఎంతవరకు సమంజసమో సమర్థనీయమో తెలియదు. కొన్ని సందర్భాలలో అసలు ఆశాఖకు చెందనివారు ఏదో పగబూని రాత్రివేళ కారుల్లో వచ్చి మేముఫలానా అని దబాయించి పుస్తకాలు ఎత్తుకొనిపోయిన సంఘటనలు కూడావున్నవి. వారు నిజమైన అధికారులైనట్లు కొన్నిగుర్తింపులైనా ప్రభుత్వం ఇవ్వాలి. వ్యాపారి చేస్తున్న వ్యాపారం సక్రమమోకాదో తేల్చేదానికి ఇన్స్‌పెక్టర్లు నిత్యం 3,4 పర్యాయములువచ్చి తనిఖీచేసి వెళ్లుచూవుంటారు. అదీ కాలదనుకుంటే పట్టపగలే రాదలచుకొనిన అధికారులు వచ్చి తనిఖీచేయవచ్చును. అంతేకాని వేళకాని వేళ వస్తూ దురుసుతనంగా వరిస్తూవుంటే ఎంతకాలం భరించగలరు? విసిగి విసిగి వ్యాపారులే సంఘటితమై ఇలాంటి అక్రమ ప్రవర్తనలను అంతమొందించుకొనే రోజులు దగ్గరలోవే వున్నాయి. ప్రభుత్వం అభ్యంతరకర సంఘర్షణలు రాకముందే విచారణ జరిపి పరిస్థితులు సరి దిద్దటం ఉత్తమమార్గం.

పాకిస్తాన్, కమ్యూనిస్టు పతాకాల ఎగురవేత

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ వర్కర్ల సంఘంపై

హైదరాబాదు, అక్టో 28

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ వర్కర్ల యూనియన్ కార్యవర్గ ఎన్నికలలో ఏర్పడిన విభేదాలు కవాడిగూడలోని యూనియన్ బిల్డింగుపై పాకిస్తాన్ మరియు కమ్యూనిస్టు పతాకాల ఎగురవేసే వరకు వచ్చాయి.

నిన్న ఉదయం వర్కర్లు తమ యూనియన్ ఆఫీసుకు వచ్చే వరకట్లా బిల్డింగుపైన రెండు పతాకాలు ఎగురుతూ ఉండటం ఆందోళనను కలిగించినది. ఈ లోగా పట్నాయక్ అనే అతను మెల్లగావచ్చి రెండు పతాకాలు తీసి పారిపో ప్రారంభించాడు.

5 నెలల ప్రచారక శిక్షణ తరగతులు

రాజమండ్రి, అక్టో 28

రాజమండ్రి హిందీ ప్రేమీ మండలి కార్యదర్శి శ్రీ తెన్నేటి రామశంకరం గారిట్లు ప్రాయుచున్నారు:

ద. భా. హిందీ ప్రచార సభ మద్రాసువారి అనుమతి పొందిన హిందీ ప్రచారక విద్యాలయం 11-5-59 నుండి రాజమండ్రిలో శ్రీ గౌతమీ గ్రంథాలయ ఆవరణలో నడుపబడుచున్నది. 1-12-59 తేదీనుండి పై విద్యాలయములో 5 నెలల ప్రచారక శిక్షణ తరగతులు ప్రారంభించుటకు దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసువారి అనుమతి లభించినది. రాష్ట్రభాషా ప్రవీణపరీక్షయందు కృతార్థులైనవారు యీ తరగతులలో ప్రవేశింపవచ్చు. చేరగోరు వారు 16-11-59 తేదీని లేక అంతకుపూర్వం తమ దరఖాస్తులు పంపవలెను.

రైల్వే వర్క్‌షాపులలో ఉత్పత్తి హెచ్చింపు

ప్రోత్సాహ పథకాలగూర్చి చర్చ

న్యూఢిల్లీ, అక్టో 28

రైల్వే వర్క్‌షాపులు వాని అనుబంధ సంస్థలలో ఉత్పత్తిని హెచ్చించేందుకు ప్రోత్సాహ పథకాన్ని ప్రవేశపెట్టుటకు రైల్వేబోర్డు మరియుభారత రైల్వే పనివారల నేషనల్ ఫెడరేషన్ ప్రతినిధులు చర్చించారు.

ఈ సంప్రదింపుల్లో ఫెడరేషన్ ప్రతినిధివర్గం ఎస్. ఆర్. వాసవదానాయకత్వంలో పాల్గొన్నది. ఉత్పత్తి హెచ్చింపు ఫలితంగా వర్కర్లర్జితాలు చేయగూడదని, వర్కర్ల ఆరోగ్యంవిషయంలోగూడా తగు శ్రద్ధ తీసుకోవాలని నిర్ణయింపబడినది.

ఉత్తర ప్రదేశ్‌లోని మున్సిపల్ కార్పొరేషన్‌లు

లక్నో, అక్టో 28

ఉత్తర ప్రదేశ్‌లో క్రొత్తగా ఏర్పరచబడిన ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లలో నాల్గింట కాంగ్రెస్‌కు మెజారిటీ రాలేదు.

బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లు

విజయవాడ బ్యాంకు ఉద్యోగుల సంఘాల విజ్ఞప్తి

(స్వ-వి)

విజయవాడ, అక్టో 28

బ్యాంకు ఉద్యోగుల జీతభత్యాల సమస్య త్రైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనేందుకు అందరి సహకారం కోరుతూ విజయవాడలోని తొమ్మిది బ్యాంకులకు చెందిన బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఒక విజ్ఞప్తిని నేడు ప్రకటించినవి. దానిలో యిలా వుంది:

"బ్యాంకు అవార్డు కొన్ని సంవత్సరాల తరబడి కోర్టులలో యీడ్చబడి చర్చించబడి తుట్టతుదకు 1-4-54 నుండి ఐదు సంవత్సరములపాటు అమలు పర్చబడి ది. 31-3-59 తో అంతమైంది. అయితే 1-4-59 నుండి బ్యాంకింగ్ పరిశ్రమలోని పనివారల జీతభత్యాలు, సర్వీసు నిబంధనలు ఎలా వుండాలి అన్న విషయాన్ని గవర్నమెంటువారుగాని బ్యాంకు యజమానులుగాని ఇంతవరకూ చర్చావేదికకు తీసుకొనిరాలేదు. ఇందువల్ల బ్యాంకు ఉద్యోగులలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగుచున్నది.

యే పరిశ్రమలోనైనా శాంతి, సుహృద్భావాలు వుండాలంటే ఆ పరిశ్రమకు సంబంధించిన యజమానులు, కార్మికులు లేక ఉద్యోగులు పీలైనంత తొందరలో ముఖాముఖి చర్చలుజరిపి ఒక నిర్ణయానికి రావడం మంచిదనటంలో సందేహంలేదు. అందుకు తాత్కాలికంగా కార్మిక మంత్రి గుట్టూరీలాల్ నందాగారు ఎనిమిది ఆగస్టున జరిగిన త్రైపాక్షిక సమావేశంలో కూడ "మధ్యవర్తి పరిష్కారానికితాముసుముఖులమని" చెల్లడించారు.

ప్రస్తుతం బ్యాంకు యజమానుల ధోరణి ఎలావుందంటే ఎలాగైనా తాలయాపనజేసి యీ విషయాన్ని కోర్టుకెక్కించాలని వారి నిర్ణయం. కార్మిక వివాదాలపట్ల కోర్టులు న్యాయాన్ని అమలు జరపటం కష్టం అందుకు కారణాలు.

1. కార్మిక వివాదాలలో వివాదగ్రస్తమైన వివిధాంశాలపైన చర్చించేందుకు కావలసిన విషయ సముదాయాన్ని సమీకరించలేకపోవడం.

2. సహజంగా కోర్టుల్లోవుండే పని ఒత్తిడివల్ల ఆ సమస్యలకు తొందరగా పరిష్కారం లేకపోవడం మొదలైనవి. కార్మిక వివాదాలను కోర్టులలో న్యాయశాస్త్ర దృష్ట్యా పరిష్కరించటంకన్నా కార్మిక సంబంధాలను దృష్టిలో వుంచుకొని మానవతా దృష్టితో పరిష్కారం చేయటం "మానవత్వం".

యిలాంటి విషయాలలో ప్రభుత్వం నిష్పాక్షికంగా వుండాలి. అలాగాక బ్యాంకు యజమానుల ఒత్తిడికి ప్రభావానికి లోనైనట్లయితే కార్మికులను తప్పక కోర్టులకు యీడ్చేదుస్థితి వాటిల్లగలదు.

మరిబ్యాంకు యజమానులు ఎట్టి పరిస్థితులలోనైనా కోర్టుకో, ట్రిబ్యునల్‌కో వెళ్ళాలని వాంఛిస్తున్నారే!

యీ క్లిష్ట పరిస్థితిలో ప్రభుత్వము వారునిష్పక్షపాతవైఖరిఅవలంబించిపెడవ త్రైపాక్షికసమావేశఒప్పందాన్ని అమలు పరుస్తారో లేదో చూడాల్సివుంది.

ఇక బ్యాంకు ఉద్యోగులు ముక్తకంఠంతో నిలబడి సాంఘిక న్యాయాన్ని-సోషల్ జస్టిస్-సాధించాల్సివుంది. అందుకు వెంటనే ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అమలు పర్చడానికి సిద్ధంగా వుండాలని కోరుతున్నాము."

బందిపోటు దొంగల దాడి

కాల్పుల్లో ముగ్గురి మృతి, ఆరుగురికి గాయాలు

గయ, అక్టో 28

సహర్‌పూర్ గ్రామంపై బందిపోటు దొంగల ముఠా జరిపినదాడిలో ముగ్గురు చనిపోయారు. దాదాపు అరడజను మంది గాయపడినారు. గ్రామస్థుల భయపెట్టడానికి ఈ దొంగలు విచక్షణారహితంగా కాల్పుల జరిపారు.

పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవము

నాగసమందర్, అక్టో 28

నాగసమందర్‌యందు పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవము జరిగినది. శ్రీ వర్ధ ఈశ్వరప్ప గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు 28-10-59 శుక్రవారము గం॥ 7కు జాతీయ పతాకమును ఎగురవేశారు. కె. బి. ఎస్. పాఠశాల బాలురు జాతీయ గీతము పాడినారు. తదుపరి వీరశెట్టి బస్వరాజు, విశ్వనాథ్ రావు పంచాయతీని గూర్చి తెలిపిరి. ముత్కె బస్వణప్ప గ్రామ పంచాయతీ అధ్యక్షులవారు గ్రామ అభివృద్ధి మరియు బాధ్యతలపై మాట్లాడిరి. శ్రీ మల్లేశప్ప ధన్యవాదాలు తెలిపిరి. తరువాత బాలురకు గ్రామస్థులకు స్వీట్స్ యివ్వబడెను.

రావల్పిండిలో పాక్ విప్లవ దినోత్సవం

సివిల్, మిలటరీ ప్రముఖులకు అధ్యక్షుని బహుమతులు

రావల్పిండి, అక్టో 27

సరిగా ఏడాదిక్రితం పాకిస్తానులో ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్ అధికారాన్ని హస్తగతం చేసుకున్న విప్లవ దినోత్సవం ఈవేళ నూతన రాజధానిలో నూతన అధ్యక్ష భవన ప్రాంగణంలో జరిగింది.

పాకిస్తాన్‌లో పది సంవత్సరాల రాజకీయ అస్థిరత్వాన్ని అంతమొందిస్తూ జనరల్ అయూబ్‌ఖాన్ ఏడాది క్రితం యీ రోజుననే విప్లవంతెచ్చి రాజకీయ కార్యకలాపాలన్నింటినీ రద్దుపరచి సైనిక పరిపాలన ప్రవేశపెట్టాడు.

యుద్ధరంగంలో సాహసం చూపిన వారికి, సివిల్ సర్వీసులో గణనీయ సేవచేసిన వారికి నేడు అయూబ్‌ఖాన్ బహుమతులు అందజేశారు. 15 గురు సైనికాధికారులు బహుమతులు పొందారు. బ్రిటిష్ విక్టోరియా క్రాస్‌కు సరిపోలిన ప్రప్రథమ నిషాని హైదర్‌ను కెప్టెన్ మహ్మద్ సర్వార్‌కు ప్రెసిడెంటు అయూబ్ ఇచ్చాడు. దాన్ని చనిపోయిన సర్వార్ భార్య స్వీకరించింది.

దాదాపు 50 మంది సివిలియనులు కూడా బహుమతులు పొందారు. ఇటీవలగా సర్వసేనానితో అభిప్రాయ భేదాలవల్ల తొలగింపబడిన సేనాని లెఫ్టినెంట్ జనరల్ హాబీబుల్లా, పశ్చిమ పాకిస్తాన్ మాజీముఖ్యమంత్రి సర్దార్ అబ్దుల్ రషీదులు, స్క్వాడ్రన్ లీడర్ సాలీంఖాన్, క్రికెటర్ ఎ. హాఫీజ్ కర్దార్, ఎలిసిక్ రన్నర్ అబ్దుల్ ఖలీక్ లుబహుమతులుపొందినవారిలో ఉన్నారు.

రావల్పిండిలోజరిగిన స్టేట్స్‌లో గవర్నర్లు ఇలాంటి ఉత్సవాలు జరిపారు. దేశమంతటా నేడు ఉత్సవం జరుపబడింది.

అయూబ్ ప్రకటన

త్వరలో బేసిక్ ప్రజాస్వామ్య సంస్థల ఏర్పాటు నుద్దేశించిన బేసిక్ ప్రజాస్వామ్యపథకపు ఆర్డినెన్సును నేడుజారీచేసిన జనరల్ అయూబ్‌ఖాన్ యీరాత్రి ఒక బ్రాడ్‌కాస్టు ప్రసంగం చేస్తూ డబ్బాగల ధనస్వామినో, రాజకీయ వేత్తనో అమాయకులైన గ్రామప్రజలు గుడ్డిగా ఎన్నుకోవలసి రాకుండా ఇకపై తమ గ్రామాన్ని తాము తమ గృహంవలె అభివృద్ధి చేసుకోగలిగేట్లు యీ పథకం రూపొందించబడిందన్నాడు.

పాకిస్తాను ప్రజలు తామెరిగిఉన్న వారిని, తాముమంచివారనీ నిజాయతీపరులనీ, సమస్థులనీ విశ్వసించిన వారిని ఎన్నుకొనే అవకాశం పొందడం పాకిస్తాను చరిత్రలో ఇదే ప్రథమమన్నాడు.

ఏడాదికిత్రితం తాను విప్లవం నడిపి సైనిక ప్రభుత్వాన్ని స్థాపించిన నిమ్మట సాధించిన ప్రగతి నాతడు సమీక్షించాడు.

దీపావళి టపాకాయలు గల మూటను కూలి బస్సునుండి క్రింద

ఎత్తివేసేవరకు పెద్ద చప్పుడుతో పేలి కూలి తక్షణమే మరణించాడు. ప్రక్కనేగల ఒక ప్రయాణికునికి తీవ్రముగా గాయాలు తగిలినవి.

దీపావళి బాణసంచా ప్రేలుడు

ఒకనిమృతి, మరొకనికి తీవ్రంగా గాయాలు

అంబాలా, అక్టో 28

కాల్కా బస్‌స్టాండువద్ద జరిగిన ప్రేలుడులో ఒకరు చనిపోయారు, మరొకరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

దొంగ బంగారు బిళ్లల తయారి

సికింద్రాబాద్ వెండి, బంగారు మార్కెట్‌లో ఒక కంసాలి దుకాణంపై పోలీసులదాడి

హైద్రాబాదు, అక్టో 28

తులం బరువు తూగే కల్తీబంగారు బిళ్లల తయారుచేసి మార్కెట్‌లో జొప్పించుచున్న ఇద్దరిని నగర పోలీస్ నేరశాఖవారు పట్టుకున్నారు. ఈ వ్యాపారంలో వీరు చాలా లాభాలు గడించారు. సికింద్రాబాద్‌లోని వెండి బంగారు మార్కెట్‌లో ఈ దొంగ బంగారు నాణెముల తయారీ పాపులదు. దానిపై పోలీసులు దాడి చేశారు. ఈ దుకాణం బ్రహ్మయ్య అను కంసాలికి చెందినది. బొంబాయిలోని ప్రఖ్యాత నగల వ్యాపారస్తుడు మున్నీలాల్ చమన్‌లాల్ కుంజ్ మోనోగ్రామ్‌గల ఇనుప సాంచాలు ఈ బిళ్లల పోతపోసేవి దుకాణంలో దొరికినవి.

బ్రహ్మయ్యను ఆతనితోపాటు ఈ వ్యాపారం జరిపే లాబ్‌చంద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఇద్దరు ఆ బొంబాయి సంస్థ బంగారు బిళ్లల సమోనాలోనే తయారు చేసేబంగారు బిళ్లలకు పైన పలుచని బంగారుపూత లోపల వెండి బిళ్లలు ఉంటున్నవి. సిసలయిన బంగారు బిళ్ళ రు. 133 కాగా ఈ దొంగ బంగారు బిళ్లలు రు. 118కు అమ్మిస్తున్నారు. ఈ ఇద్దరు చాలాకాలం నుండి అమాయకులగు చాలామంది గ్రామస్థుల మోసం చేశారు.

అక్టోబరు 6వ తేదీన మిశ్రీలాల్ అను బంగారు వ్యాపారి లాబ్‌చంద్ నుండి ఈ నకిలి బిళ్ళకు కొన్నాడు. దానిని ఆతను కత్తిరించగా మధ్యన వెండి కాన్పించినది. దీనిపై పోలీసులకు ఈ సమాచారాన్ని అందించాడు. బోపాల్ జగ్గయ్య అను మరో బంగారు వర్తకుని గుమాస్తా ఈశ్వరయ్యగూడా లాబ్‌చంద్‌వద్ద మరో ఇట్టి బిళ్ళనే కొనుక్కోవచ్చాడు.

నిజామాబాదు సహకార సంఘాల సమావేశం

హైద్రాబాదు, అక్టో 28

నిజామాబాదు జిల్లా సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం అక్టోబర్ 26న సహకార సెంట్రల్ బ్యాంక్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన జరిగింది.

హైద్రాబాద్ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ యీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రజల సాంఘిక ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు చాల ఉపయోగకరమన్నారు.

నిజామాబాదు సెంట్రల్ సహకార బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ కాశీనాథరావు ముకాపల్కార్ సభికులకు స్వాగతం చెప్పారు.

నిన్న శ్రీ అన్వారీ నిజామాబాదులోని సహకార కేంద్ర బ్యాంక్, మార్కెటింగ్ సొసయిటీలను సందర్శించి బోధన్ వెళ్ళిఅక్కడి "టాకా" సర్వసభ్య సమావేశములో పాల్గొని రుదూర్ సహకార ఉత్పత్తి దారుల కేంద్రాన్నికూడ సందర్శించి నేడు హైద్రాబాదు వచ్చారు.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము



దీపక్ మహల్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

[Nima] — శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము.

సుధాకర్ ఫిలిమ్స్‌వారి

* వచ్చిన కోడలు నచ్చింది *

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్., సూర్యకాంతం, రాజనాల, జమున, రేలంగి, కన్నాంబ, బాల్సరీటా మరియువర్గ.

దర్శకత్వం: యోగానంద్. పాటలు, సంభాషణలు: ఆత్రేయ. సంగీతం: సుసర్ల.

సాగర్ - హైద్రాబాదు. మినర్వా - సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥.

ప్రత్యేక మ్యాటినీ: ప్రతిరోజు సా॥ 2-30 గం॥ సాగర్ టాకీసుయందు మాత్రమే.

మోహన్ టాకీస్ - నిజామాబాదు. పూర్ణా థియేటర్స్ - వైజాగ్.

తదుపరి మార్పు: మార్కండేయ - వరంగల్.

[Trupix] ఫిమ్రియా విడుదల.

దీపావళి పండుగకు

సమంజైన ఆకర్షణీయ నూతన డిజైనుల కొత్తస్టాకు కొనండి:

సిల్క్ సిల్క్ దుస్తులు

తమ అభిరుచులకు తగిన అందమైన దుస్తులు.

రుంగ్టా & కంపెనీ

పత్తర్‌గట్టి హైద్రాబాద్ ఫోన్: 5560 | మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్ ఫోన్: 74291

(A. A)

ASP-LIC-AS-12 A TB

1959 బోనసు సంవత్సరం

ఇప్పుడే లాభములతోగల పట్టాను తీసుకోండి!

త్వరలోనే రెండవ మదింపు

1959 డిశంబరు 31 తేదీకి జీవిత భీమా కార్పొరేషను ఆస్తి అప్పుల రెండవ మదింపు జరుగును. ఆ తేదీన అమలులో వుండి అర్హతగల లాభములతో కూడిన పట్టాలన్నీ ఈ మదింపువల్ల తేలే లాభాలను పొందుటకు హక్కును పొందివుండును.

1957 డిశంబరు 31 వ తేదీకి జరిగిన మదింపువల్ల కార్పొరేషను జారీచేసిన లాభాలతోగల పట్టాలపై ఈ క్రిందిరేట్ల ప్రకారము బోనసు) ప్రకటించుటకు తగినంత లాభములు తేలినవి:

ఎండోమెంటు భీమా: సం॥కు రు 1000 ల భీమా మొత్తమునకు రు 14 లు

పూర్తి జీవిత భీమా: సం॥కు రు 1000 ల భీమా మొత్తమునకు రు 17½ లు

ముఖ్య గమనిక: భీమా మొత్తమును తగ్గించి చెల్లించి వేసిన (పెయిడప్ చేసిన) పట్టాలుగాని లేదా 1959 డిశంబరు 31 వ తేదీకి ముందు మురిగిపోయిన పట్టాలుగాని లాభములను పొందుటకు తగవు.

మీ భీమా పట్టాను భద్రముగా వుంచండి. సక్రమముగా ప్రీమియములు చెల్లించండి. రెండవ మదింపువల్ల తేలే లాభములకు మీ పట్టా అర్హత పొందునట్లు చూడండి.

జ్ఞాపకముంచుకోండి 1959-బోనసు సంవత్సరం

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

పింప్రి పెన్సిలిన్ ఉత్పత్తుల ధర

త్వరలోనే మరికొంత తగ్గింపబడగల అవకాశం

బొంబాయి, అక్టో 28

పూనాకు సమీపంలోగల పింప్రిలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ ఉత్పత్తుల ధరలు త్వరలో గమనార్హంగా తగ్గింపబడగలవని ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. టి. రాజా తెలిపారు.

ఈ మధ్య ఎ. ఐ. ఆర్. పూనా నుండి చేసిన బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో ఫ్యాక్టరీ ఉత్పాదనశక్తి శీఘ్రగతిన పెరుగుతున్నదని ఉత్పత్తుల అమ్మకం గూడా అభివృద్ధిని సాధిస్తున్నదని పని వారల సమర్థత పెరుగుతున్నదని తెలిపారు. ఈ కారణాలవల్ల ఉత్పత్తుల ధరలు గత సంవత్సరంలో నలుబది శాతం తగ్గింపబడినవి. మరికొంతగా ఈ ధరల తగ్గించే విషయం ఆలోచనలో ఉన్నది.

ప్రస్తుతం మన దేశానికి 60 మిలియన్‌ల మేగ్యా యూనిట్ల పెన్సిలిన్ అవసరమని దేశపు పెన్సిలిన్ అవసరాలు పెరుగుతున్నందున ఈ రంగంలో స్వయం సమృద్ధతను మనం సాధించడం సులభ సాధ్యంకాదని ఇప్పుడు పెన్సిలిన్ అవసరాల మనం 50 శాతం మాత్రమే తీర్చుకొన గలుగుతున్నామన్నారు.

రష్యా సహాయంతోమరొకయాంటిబయోటిక్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం నెలకొల్ప దలుస్తున్నది. ప్రయివేటు రంగంలో మరో రెండు పెన్సిలిన్ ఫ్యాక్టరీలు నెలకొల్పబడగలవు.

రాకపోకలు

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కన్వీనర్ శ్రీ ప్రభాకర్ జీ వార్ధాకు బయలుదేరి వెళ్ళారు. అక్కడనుండి యన కాశ్మీరుగా ఢిల్లీవెళ్ళి ప్రధాని నెహ్రూను కలుసుకొని పఠాన్‌కోట మీదుగా తెనాలివచ్చి నవంబర్ 29కి హైద్రాబాదు తిరిగి వస్తారు.

సంక్షిప్త వార్తలు

పోలింగ్ బూత్ పైదాడి

అలహాబాదు, అక్టో 28: కౌట్రా వార్డులోని పోలింగ్ బూత్‌పై సుమారు 200 మంది దాడిచేసి బ్యాలట్ పెట్టెల్ని పగులగొట్టి ఒక అభ్యర్థి శిబిరానికి నిప్పు పెట్టిన సందర్భంలో యిద్దరు అభ్యర్థులతో సహా 8 మందిని నగర పోలీసులు అరెస్టు చేశారు.

విలేఖరిపైదౌర్జన్యం

షికాగో, అక్టో 28: చికాగో ట్రిబ్యూన్ ప్రముఖ విలేఖరి జూల్స్ దూ బోయిస్ (లాటిన్ అమెరికా)పై దౌర్జన్యకాండ జరిగిందనీ అతనినిచంపు తామనే బెదిరింపులుకూడ వచ్చినవనీ ఆపత్రిక ప్రచురించినది, ఇటీవలగా ఆ విలేఖరి ప్రభుత్వవిధానాల్ని విమర్శిస్తున్నాడట.

కేరళలో ప్రశాంత పరిస్థితి

ఎర్నాకులం, అక్టో 28: రాష్ట్రపతి పరిపాలనను ప్రవేశపెట్టిన తరువాత కేరళలో ప్రశాంత పరిస్థితి నెలకొన్నదని కేంద్ర హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు. ఎన్నికల ఏర్పాట్లు చురుగ్గాసాగుతున్నవన్నారు.

దక్షిణజోన్ రాష్ట్రాలకు సమష్టి పోలీసు దళం

దక్షిణజోన్-మద్రాసు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ - కు సమష్టి పోలీసు దళాన్ని ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు గైకొన బడుతున్నవనీ, యీ ప్రతిపాదనను వ్యతిరేకించిన కేరళ కూడ ఆ తరువాత అందు చేరవచ్చుననీ శ్రీ దాతార్ అన్నారు.

విలేఖరి పైదాడి

లండన్, అక్టో 28: బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నిన్న బ్రిటిష్ కొత్త ప్రార్థమెంటు తొలి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుతసుముఖ వాతావరణాన్ని కొనసాగించే నిమిత్తం శిఖరాగ్ర సమావేశాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతము ఉద్రిక్తత తగ్గిందన్నారు.

రష్యా ఉపమంత్రి ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, అక్టో 28: సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రివాసిలీకుజ్నెట్స్ రాజకీయకమిటీలో ప్రసంగిస్తూ అణు ఆయుధాల ఉత్పత్తి నిషేధానికీ, యిప్పుడున్న వాటిని నాశనం చేయడానికీ, అణు ప్రయోగాల్ని విరమించడానికీ తగు చర్యల్ని వెంటనే తీసుకోవాలన్నారు. సోవియట్ ప్రతిపాదనలకు సవరణల పరిశీలనకు తాము సిద్ధమేనన్నారు.

అణు ప్రయోగాల నిషేధం

జెనీవా, అక్టో 28: అణు ప్రయోగాల నిషేధం గురించి అమెరికా సోవియట్, బ్రిటన్లచర్చలు తిరిగి ప్రారంభమయినవి, వివాదాస్పద అంశాల్ని వీరు పరిశీలిస్తున్నారు.

భద్రతామండలి విస్తరణ

ఐక్యరాజ్యసమితి, అక్టో 28: భద్రతా సమితి విస్తరణ విషయమై ఐదు అగ్రరాజ్యాలలో ఒప్పందాన్ని సాధించడానికి కమిటీని నియమించాలనే ప్రతిపాదనను ఇండియా, సిలోన్లు వ్యతిరేకించినవి. రాజకీయ కమిటీలో ఒకతీర్మానం ద్వారా ఆ ప్రతిపాదన చేయబడింది.

దక్షిణాఫ్రికాపై తీర్మానం

ఐక్యరాజ్యసమితి ట్రస్టీషిప్ కమిటీ ముందు దక్షిణాఫ్రికాపై ఇండియా, సిలోన్, పాకిస్తాన్, బర్మా మరి 17 దేశాలతో కలసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినది. దక్షిణాఫ్రికా అంతర్జాతీయ ట్రస్టీషిప్ విధానాన్ని అంగీకరిస్తూ ఐక్యరాజ్యసమితితో రాయబారాలు జరపాలని ఆ తీర్మానంలోఉంది.

పాడుబడిన బావిలో శిశువు శవం

భువనగిరి, అక్టో 28

భువనగిరి గంజు హరిజన వార్డులో నివసించే ఒక స్త్రీ డిప్యూటీ కలెక్టరు కార్యాలయము వెనుక పాడుబడిన చేదబావిలో తనకు పుట్టిన పిల్లను పారవేసినది. అట్టి శిశువు బావిలో శేలగా బాటసార్లు ఎవరో చూచి పోలీసు వారికి తెల్పగా వారు పంచనామచేసి ఆసుపత్రికి పరీక్షకొరకు పంపించినారు. ఈ సందర్భంగా ఒక స్త్రీని అరెస్టుచేసి నల్లగొండ ఆసుపత్రికి పంపించి విచారణ చేయుచున్నట్లు తెలియుచున్నది.

పరిగి తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు

పరిగి, అక్టో 28

పరిగి తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన ఈ దిగువ చూపబడిన మండలాలకు క్రొత్త కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది:

పరిగి మండలము:- బస్వంతరెడ్డి అధ్యక్షుడు, బస్వరాజు ఉపాధ్యక్షుడు. పి. వెంకట రామయ్య కార్యదర్శి సభ్యులు: లక్ష్మీకాంతరావు, ఆర్. అనంతారెడ్డి, అహ్మదు మరీఫ్, సిద్ధాంతి వెంకటాచారి. అంతయ్య (హరిజన్).

గండెడు మండలము:- డి. మోఘారెడ్డి అధ్యక్షుడు, జి. దశరథరెడ్డి ఉపాధ్యక్షులు, కె. చెన్నారెడ్డి కార్యదర్శి. సభ్యుడు: జి. నారాయణరెడ్డి, డి. అనంతారెడ్డి, ప్రతాపరెడ్డి, రహమాన్ బేగు, బద్దుల ఎల్లయ్య (హరిజన్).

కంకల్ మండలము:- సి. వెంకటరెడ్డి అధ్యక్షుడు, కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షుడు, కె. నారాయణరెడ్డి కార్యదర్శి. సభ్యులు: రామచంద్రారావు, గోపాల్ రెడ్డి, కృష్ణయ్య.

మహ్మదాబాదు మండలము:- యమ్. వెంకటరెడ్డి అధ్యక్షుడు, కె. ప్రతాపరెడ్డి కార్యదర్శి. సభ్యులు: సుందర్ రావు, భీంరెడ్డి, రఘుపతిరెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రభుణాచారి, కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, సిద్దప్ప, హబీబుర్రహమాన్, సత్యనారాయణ్ రెడ్డి, దాసరి సాయన్న (హరిజన్).

మోటార్ సైకిల్ ఢీకొని ప్రమాదం

భువనగిరి, అక్టో 28

భువనగిరి గంజు చౌరస్తాలో 25వ తేదీన 2 గంటలకు సైకిల్ మోటారు నెం. 4453 గలది ఒక పిల్లవానికి తాకి గాయములు తగిలినవి.

అఖిల భారత రిండర్ పెస్టు ఆఫీసర్ల ప్రథమ మహాసభ నవంబర్ 10 నుండి 15 వరకూ ఊబిలీహాలులో జరుగుతుంది. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీతిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబర్ 29

ప్రారంభం	32 39
ముగింపు	32 37

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, అక్టో 28
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	60-0-0 62-0-0
సెంబర్లు కొ॥	62-0-0 64-0-0
సాంబర్లు పా॥	74-0-0 77-0-0
కొత్త సాంబర్లు	78-0-0 76-0-0
నూకలు	40-0-0 52-0-0
వరంగల్ సాం.పా॥	78-0-0 84-0-0
కందులు పెద్దవి కొ॥	59-0-0 68-0-0
కందులు చిన్నవి కొ॥	49-0-0 52-0-0
మినుములు	52-0-0 58-0-0
సెనగలు	45-0-0 46-0-0
బెల్లం	60-0-0 78-0-0
పెసళ్ళు కొ॥	51-0-0 54-0-0
తెల్లజొన్నలు	51-0-0 52-0-0
పచ్చజొన్నలు	35-0-0 36-0-0
మిరపకాయలు	290-0-0 290-0-0
పసుపు	115-0-0 130-0-0
ఉల్లిగడ్డ	20-0-0 26-0-0
చింతపండు	160-0-0 210-0-0
తెల్లనువ్వులు	98-0-0 105-0-0
నల్లనువ్వులు	40-0-0 41-0-0
పెద్ద కందిపప్పు	85-0-0 92-0-0
చిన్న కందిపప్పు	75-0-0 77-0-0
సెనగపప్పు	55-0-0 56-0-0
పెసరపప్పు	70-0-0 76-0-0
మినుప పప్పు	71-0-0 75-0-0
ఆముదాలు	
లంకపిండి	59-0-0 60-0-0
ఇలాతికాయ	40-0-0 57-0-0
యెర్రనువ్వులు (12 శేర్ల మణుగు)	91-0-0 91-8-0
అల్లం	10-0-0 10-8-0
యెల్లిగడ్డ	10-0-0 12-0-0
పలుకునూనె	15-14-0 15-15-0

ఈ పరికారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులుపంపవచ్చును తెప్పించుకోవచ్చును

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890
హైద్రాబాద్, అక్టో 28

బంగారం	123-8-0
టోక్ చిపు	124-0-0
నవరను	80-4-0
వెండి (తు॥ 100 కి)	206-0-0
డాలర్	2-1-6

అస్సాం రాష్ట్రంలోని కల్లోలిత ప్రాంతం

మికిరు కాచారు కొండజిల్లా, నిబుసాగరు రిజర్వుఅడవుల గూర్చి ప్రకటన

షిల్లాంగ్, అక్టో 28

అస్సాం రాష్ట్రములోని మికిర్ మరియు ఉత్తర కాచార్ కొండ జిల్లా పూర్తిగాను సిల్‌సాగర్ జిల్లా లోని ఏడు రిజర్వుఅడవుల మరో రెండు రిజర్వు ఫారెస్టు ప్రాంతాలను ఆరునెలల కాలముపరకు కల్లోలిత ప్రాంతంగా అస్సాం గవర్నర్ ప్రకటించారు.

తంతి, తపాలాశాఖ

భారతాధ్యక్షుని తరపున డివిజనల్ ఇంజనీర్, తంతి, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం-4 వారు డా బాగా ర్డెన్సులో ఉన్న పాత డి. ఇ. టి. కార్యాలయపు భవనములో కొంత భాగము భూమట్టమునకు పడగొట్టి సదరు ప్రదేశమునుండి తొలికిన వస్తువులను ఖాళీచేయుటకున్నూ మరియు కొనుటకున్నూ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అందచేయుటకు ఆఖరుతేది 5-10-59 నుండి 25-11-59 వరకు పొడిగించడమైనది. తదుపరిచేరిన టెండర్లు అంగీకరింపబడవు. టెండరు ఫారములు, పూర్తి వివరములు పై వారి కార్యాలయమునుండి నెట్టుకు రు. 2/- చొప్పున పైకం పంపిన పొందగలరు. DA116(20)

శక్తివేల్ ఫిల్ముప్రొడక్షన్సు
మద్రాసు-29

కావలెను

నూతన నటీనటులు, దరఖాస్తు ఫారములు, ఇతర వివరములకు క్రింది అడ్రసునకు రూ. 2/- M. O. ద్వారా పంపవలయును.

డాక్టర్ వి. ఆర్. శేఖర్,
శక్తివేల్ ఫిల్ముప్రొడక్షన్సు,
25, సోమసుందరదేవర్ 1వ వీధి,
మద్రాసు-28.

నాగార్జునసాగర్ డామ్

టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డామ్ డివిజన్, నెం. 3, విజయవాడవారు నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే ఈ క్రింద తెలుపబడిన పనికొరకు ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్టర్డు కాబడిన సి. డబ్ల్యు. డి. రైట్స్ అండ్ ప్రివిలేజెస్ "ఏ" మరియు "బి" తరగతి కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు 1959 సం॥ నవంబరు 10 వ తేదీ సా॥ 4-00 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లు పై వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు వేళలయందు సెట్టు ఒకటింటికి రు. 2-04 న. పై. చెల్లించిన 26-10-1959 తేదీ నుండి పొందగలరు.

ఫారమ్ ఆఫ్ కంట్రాక్టు: "లంప్‌సమ్"
కంట్రాక్టు కాలము: మూడు మాసములు.

వరుస నెంబరు	పని పేరు	ఎర్నెస్టు పైకము
1.	కృష్ణానది డౌన్‌స్ట్రీమ్ యొక్క కృష్ణా వంతెన నుండి ఇసుకను నాగార్జునసాగర్ డామ్, లెఫ్ట్ బ్యాంక్ 1 నుండి 4 బ్లాకుల వద్దకు చేర్చుట,	రు. 1000/-

సం॥ ఆర్. సి. రావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డామ్ డివిజన్ నె. 3, నాగార్జునసాగర్ డామ్.

మహారాజశ్రీ కర్నూలు స్మాలుకాజు జడ్జికోర్టులో
S. C. 249/1959

పా. భభూతుముల్ ఖాన్‌మల్ అనుభరంవారు కర్నూలు — వాది
VS
రామి రెడ్డి సాకిన్ సికింద్రాబాదు — ప్రతివాది

ఈ నెంబరు ఊహా మొత్తం 170-14-0 లు రాబట్టుకొను నిమిత్తం వాది ప్రతివాది పైదాఖలుచేసి వున్నాడు. ప్రతివాది హాజరుఅయి ఆక్షేపణలు దాఖలుచేయు నిమిత్తం వాయిదా 10-11-59 తేదీకి వేయబడియున్నది. ఆ దినం పగలు 10 గంటలకు హాజరుఅయి తెలుపుకోవలసినది లేనియెడల యెక్సుపార్టీగా తీర్మానం అవును.

కర్నూలు, 13-10-59
V. కృష్ణమూర్తి
వాది ప్లీడరు.

నేడే మ॥ 2-30 గం॥ గొప్ప విడుదల

తాను తప్ప దిక్కులేని తండ్రి, సోదరులకోసం తన సౌఖ్యాన్ని త్యాగంచేయాలా అక్కరలేదా అన్న అగ్నిపరీక్షకు గురైన ఉత్తమ మహిళ గాథ.

ఇదే మొదటిసారి తలత్ మహమూద్ తెలుగు చిత్రములో పాటలు పాడారు.

-: తారాగణం :-
* కృష్ణకుమారి,
* బాలయ్య,
* రమణారెడ్డి,
* సూర్యకాంతం,
* ఆదోనిలక్ష్మి,
* హార్‌నాథ్,
* తదితరులు.

-: సంగీతం :-
రమేశ్‌నాయుడు.

-: దర్శకత్వం :-
కమల్ ఘోష్.

-: ప్లేబ్యాక్ :-
తలత్ మహమూద్, సుశీల, రాణి.

చిత్ర రహత్ కమల్ రామాటాకీస్
సికింద్రాబాదు. హైద్రాబాదు. హైద్రాబాదు. వరంగల్.

నేడు ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

ప్రేక్షకులకు గమనిక:
మొదటిరూరము: చిత్ర మరియు రహత్ టాకీసులలో ప్రతిరోజు మ్యాటినీ 2-30 గంటలకు.

(Nima)

టెండరు నోటీసు

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ఈ క్రింద తెలుపబడిన పనులకు జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, పోస్టు కొత్తగూడెం కాలరీస్, వారిపేర 1959 సం॥ నవంబరు 28 వ తేదీ మధ్యాహ్నం 12-00 గం॥ లకు అందునట్లు సీల్డుటెండర్లు పంపవలెను. సదరుటెండర్లు 1959 సం॥ నవంబరు 30 వ తేదీన తెరువబడును.

గ్రూప్ నెం.	పని పేరు	స్థలము	అంచనా వేయబడిన మొత్తం	ఎర్నెస్టు పైకం (1 % మొత్తం ఖరీదులో)	పూర్తి చేయవలసిన కాలము
కొత్తగూడెం కాలరీస్:					
1.	"ఏ" క్లాస్ క్వార్టర్లు.	2 నెం. గౌతంఖాని నె. 9 & 10 కొత్తగూడెం కాలరీస్	రు. 28,000.	రు. 280.	1960 ఆగస్టు ఆఖరు వరకు.
2.	"బి" — డిటో —	12 నెం. — డిటో —	రు. 96,000.	రు. 960.	డిటో
3.	"సి" — డిటో —	30 నెం. — డిటో —	రు. 1,86,000.	రు. 1860.	డిటో
4.	"డి" — డిటో —				
	గ్రూప్ నెం. 1.	100 నెం. గౌతం ఖాని నె. 9, 10 & 11 కొత్తగూడెం కాలరీస్	రు. 2,40,000.	రు. 2400.	1960. డిసెంబర్ ఆఖరు వరకు
	— డిటో — 2.	100 నె. — డిటో —	రు. 2,40,000.	రు. 2400.	డిటో
	— డిటో — 3.	నె. 100ర్లు — డిటో —	రు. 2,40,000.	రు. 2400.	డిటో
	— డిటో — 4.	నె. 110ర్లు — డిటో —	రు. 2,64,000.	రు. 2640.	డిటో
తాండూర్ కాలరీస్:					
1.	"డి" క్లాస్ క్వార్టర్లు	నె. 100ర్లు. నె. 65 డిప్	రు. 2,40,000.	రు. 2400.	డిటో
తాండూర్ కాలరీస్ (మండమారి ప్రదేశము)					
1.	"డి" క్లాస్ క్వార్టర్లు				
	గ్రూప్ నె. 1 రు.	నె. 100ర్లు మండమారి ప్రదేశము	రు. 2,40,000.	రు. 2400.	డిటో
	గ్రూప్ నె. 2 రు.	నె. 106ర్లు — డిటో —	రు. 2,54,400.	రు. 2544.	డిటో
రామగుండమ్ మైన్స్:					
1.	"డి" క్లాస్ క్వార్టర్లు				
	గ్రూప్ నె. 1.	నె. 100ర్లు గోదావరి ఖాని ప్రదేశము	రు. 2,40,000.	రు. 2400.	డిటో
	గ్రూప్ నె. 2.	నె. 100ర్లు — డిటో —	రు. 2,40,000.	రు. 2400.	డిటో
యల్లందు కాలరీస్:					
1.	అండర్ మేనేజర్ల బంగళాలు	నె. 1 రు. యల్లందు కాలరీస్	రు. 22,500.	రు. 225.	1960 ఆగస్టు ఆఖరు వరకు
2.	"ఏ" క్లాస్ క్వార్టర్లు	నె. 8ర్లు — డిటో —	రు. 42,000.	రు. 420.	డిటో
3.	"సి" క్లాస్ క్వార్టర్లు	నె. 14ర్లు — డిటో —	రు. 86,800,	రు. 868.	డిటో

ఎర్నెస్టుపైకము నగదు గాని లేక గవర్నమెంటు సెక్యూరిటీలద్వారాగాని పేమాస్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు వారివద్ద గాని లేక ఏజెంటు, తాండూరు కాలరీస్, బెల్లంపల్లి పోస్టు వారి వద్ద గాని లేక కార్యదర్శుల కార్యాలయము, మెహర్‌మంజిల్, ఖైరతాబాద్ పోస్టు, హైదరాబాద్-(ద)-4 (ఆం. ప్ర) వారివద్దగాని జమచేసి, సదరుటెండరుకు జతపరచి పంపవలెను. లేనిటెండరు సదరు టెండరు పరిశీలింపబడదు.

గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటుబాండు సంతకము పెట్టునప్పుడు అంచనావేయబడిన మొత్తములో 1 % ఎర్నెస్టుపైకము అధికముగా జమచేయవలెను.

టెండరుఫారము, ప్లాను, స్పెసిఫికేషన్లు, క్వాంటిటీల షెడ్యూలు, పేమాస్టరు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం పోస్టు వారినుండి గాని లేక ఏజెంటు, తాండూర్ కాలరీస్, బెల్లంపల్లి పోస్టువారినుండి గాని లేక కార్యదర్శుల కార్యాలయము, మెహర్‌మంజిల్, ఖైరతాబాదు పోస్టు, హైదరాబాద్-(ద)4 (ఆం. ప్ర) వారినుండి గాని ప్రతిగ్రూప్‌కు సెట్టుఒకటింటికి రు. 5/- చొప్పున చెల్లించిన పొందగలరు.

జనరల్ మేనేజర్‌గారికి ఏ టెండరుగాని లేక అందులో కొంతభాగముగాని లేక అన్ని టెండర్లుగాని కారణములు చెప్పకుండా నిరాకరించే అధికారము వారికి ఉన్నది.

జనరల్ మేనేజర్
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ పోస్టు (ఆంధ్ర ప్రదేశ్)

Edited Printed and published by N. Narotham Reddy M.A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Printing Press Hyderabad (A.P.)